


సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com

బుధవారం 1 అక్టోబర్ 2025 | పేజీలు 8



# జాబ్ కేలండర్‌కు సిద్ధం కండి...!



గాంధీయిజం



జాగ్రఫీ



కరెంట్ అఫైర్స్



పాలిటీ

ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్

స్కాన్ చేయండి



ఎకానమి



ఏపీ,తెలంగాణాలలో జాబ్ కాలెండర్ త్వరలో....

# జాబ్ కేలండర్‌కు సిద్ధం కండి..!

**ఫలితాలు, కేసులు అంటూ కొంత ఆలస్యం అయిప్పటికినీ ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉద్యోగాలు పొందిన నిరుద్యోగులు సంతోషంలో ఉన్నారు. సాక్షాత్తూ ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులే ఉద్యోగాలకి ఎంపికయిన యువతకి అపాయింట్‌మెంట్ లెటర్స్ ఇస్తుండటం ప్రభుత్వాల ప్రాధాన్యాన్ని తెలియపరుస్తుంది. తెలంగాణాలో గతంలో డిఎస్సీ ఉద్యోగార్ధులకు, రీసెంట్‌గా గ్రూప్ వన్ ఉద్యోగార్ధులకు సి.ఎం. రేవంత్‌రెడ్డి నియామక పత్రాలు ఇవ్వడం, ఆంధ్రప్రదేశ్‌లో అయితే డి.ఎస్సీకి ఎంపికయిన సుమారు పదహారు వేల ఉద్యోగార్ధులకు నారా చంద్రబాబు నాయుడు నియామక పత్రాలు అందజేసారు. ఈ రెండు సంఘటనలు నిరుద్యోగ యువత పట్ల ప్రభుత్వాలు చూపిస్తున్న ఆసక్తిని తెలియజేస్తున్నాయి.**

ఉభయ తెలుగు రాష్ట్రాలలో గత ప్రభుత్వాలు ఇచ్చిన నోటిఫికేషన్స్ ప్రక్రియలను పూర్తి చేసే పనిలో ప్రస్తుత ప్రభుత్వాలున్నాయి. ఈ ప్రక్రియ వేగంగా జరుగుతోంది. తెలంగాణలో తాజాగా గ్రూప్-2 నియామక పత్రాలు కూడా ఇవ్వడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే 2018 గ్రూప్ వన్ కేసు కోర్టు పరిధిలో ఉంది. ఎంపికైనారు అని చెప్పబడుతున్న వారు ఆల్రెడీ ఉద్యోగాలలో ఉన్నారు. ఇక ఎ.పి. 2023 గ్రూప్-1, గ్రూప్-2 ఫలితాలను కోర్టు అనుమతి ఇచ్చే వరకు వెల్లడించరాదని స్పష్టమయింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో 2023 గ్రూప్‌వన్, గ్రూప్-2 ఉద్యోగార్ధులు, ఇటు ఆయా జాబితాలో ఉన్నవారునూ, లేని వారునూ ఇరువురూ తీవ్ర ఉత్కంఠలో ఉన్నారు. ఇది క్లుప్తంగా ఉభయ తెలుగు రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎంపిక ప్రక్రియ దశలు.

తెలంగాణ గ్రూప్ వన్ ప్రక్రియ ఆది నుండి జటిలంగా తయారయి, చివరకు నియామక పత్రాలను ఎంపికయిన వారికి ప్రభుత్వం అందించింది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో 2023 గ్రూప్-1,2లు కోర్టు అనుమతి కొరకు ఎదురుచూస్తున్నాయి. 2018 గ్రూప్ వన్ పై తీర్పు ఎలా వస్తుందో చూడాలి. ఇవన్నీ గమనిస్తున్న సగటు నిరుద్యోగి భయపడే పరిస్థితి. ఎందుకంటే కాలం, డబ్బు వెచ్చించి కష్టపడి చదివి, చివరకు నోటిఫికేషన్‌లు కోర్టు తలుపులు తడుతుంటే ఎవరిని నమ్మాలో, ఏమి నమ్మాలో తెలియని పరిస్థితి.

అయితే ఉభయ తెలుగు రాష్ట్రాలలోనూ ఫ్రెష్‌గా నోటిఫికేషన్లు వస్తాయని, వస్తే జాబ్ కేలండర్‌ల పరిస్థితి ఏమిటి? అనేది ఉద్యోగార్ధులు ఎంతగానో ఆశతో ఉన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ 2026 సంవత్సరానికి కేలండర్ ఇస్తామని, అందుకు సంబంధించిన రూట్ షెడ్యూల్‌ని, కసరత్తుని ప్రభుత్వం, జి.ఎడి మరియు ఏపీపీఎస్సీ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ ప్రయత్నాలను ఎ.పి.కి చెందిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు ముమ్మరంగానే చేస్తున్నారు. ఇందులో భాగంగానే కుదిరితే కేలండర్‌లో లేదా డిశెంబర్ 2025లోపలే గ్రూప్-1 150 పోస్టులతో ఫ్రెష్ నోటిఫికేషన్ ఇవ్వడానికి ఏపీపీఎస్సీ సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తున్నది. అంతేకాదు, ఎ.పి. గ్రూప్-1లో ఇంతకు మునుపు ఉన్న ప్రిలిమ్స్‌లోని రెండు పేపర్లను ఒకటి చేయడం, అలానే మెయిన్స్‌లో వేర్వేరుగా ఉన్న క్వాలిఫై తెలుగు, ఇంగ్లీష్ పేపర్లను కలిపి ఒకే పేపర్ పెట్టేయడం, ఇంతకన్నా మించి అత్యంత ప్రామాణికంగా రోస్టర్ పాయింట్లను రాబోతున్న పరీక్షలకి ముందే ప్రిపేర్ చేయడం... ఇలా ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రాబోయే నోటిఫికేషన్‌లను ఇవ్వాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.



అలానే తెలంగాణా రాష్ట్రంలో 50 వేల ఉద్యోగాలను రాబోయే నోటిఫికేషన్‌లలో ప్రకటించాలని ఆందోళనలు, నిరాహారదీక్షలు జరుగుతున్నాయి. తెలంగాణలో కూడా నూతనంగా జాబ్ కేలండర్ ఇవ్వడానికి కదలికలు జరుగుతున్నాయి. ప్రస్తుతం గ్రూప్ వన్, గ్రూప్-2 నియామకాలు జరుగుతున్నందున ఇవి పూర్తి కాగానే నూతన నోటిఫికేషన్‌లపై తెలంగాణా ప్రభుత్వం ఖచ్చితంగా దృష్టి సారిస్తుంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలు మళ్ళీ అధికారంలోకి రావాలని గట్టిగా అనుకుంటున్నాయి. కనుక నిరుద్యోగులకి ఎంతో కొన్ని వందల్లో నైనా ఉద్యోగాలకు వివిధ నోటిఫికేషన్లు ఇస్తారు. ఆశావాదానికి మనం ఖర్చు పెట్టాల్సిన డబ్బు ఏమీ ఉండదు కదా! నెగిటివిటికి ఆరోగ్యం చెడగొట్టుకొని, టెన్షన్ పడి, ఆసుపత్రులకు డబ్బులు కట్టవలసి వస్తుంది కదా!

మొన్న ఆంధ్రప్రదేశ్‌లో డి.ఎస్సీ., జాబులు సాధించిన వారు గత పదెనిమిది సంవత్సరాల నుండి చదువుతున్న వారే కావటం విశేషం. అలాగని డి.ఎస్సీ కొరకు వారు ఒకపక్క ఎదురుచూస్తూనే, మరోపక్క ఖాళీగా కూర్చోకుండా ఎంతో కొంత జీతానికి ప్రయివేటు స్కూల్సులో పాఠాలు చెప్పిన వారే.. గమనించండి. ఇపుడున్న పరిస్థితుల్లో జన్మకో శివరాత్రి అన్నట్లు, పుష్కరానికి పన్నెండేళ్ళు అన్నట్లు గట్టిగా ఓ రెండుసార్లు పోటీ పరీక్ష రాసుకునే ఛాన్స్ వస్తుంది. ఈలోగా వయసు అయిపోతుంది. ఒకవేళ పాలిత ప్రభుత్వాలు దయతలచి పరీక్షలు రాసుకునే ఏజ్‌ని పెంచితే గనక మరో ఛాన్స్ వస్తుంది. అంతే! అందుకని మొదటి ప్రయత్నమే గట్టిగా చేయాలి. మరోసారి మరో నోటిఫికేషన్ వచ్చేనాటికి మన పరిస్థితులు మారిపోతున్నాయి. పెళ్ళిళ్ళు అవుతాయి లేదా ప్లాన్ బికి వెళ్ళిపోయి ఉంటాం లేదా ఏదో ఒక చిన్నపాటి ఉద్యోగం చేసుకుంటూ సబ్జెక్టుని మరచిపోయి ఉంటాము. ఎందుకంటే మనం ఎల్లకాలం పోటీ పరీక్షల ప్రిపరేషన్‌లో ఉండలేము కదా!

ప్రభుత్వాలు కూడా నిరుద్యోగుల పట్ల దయ తలచాలి. తాము గెలవడానికి నిరుద్యోగులు గట్టిగా భుజం కాస్తారు. తరువాత ఆ నిరుద్యోగులకే జాబ్ నోటిఫికేషన్‌లు ఇవ్వడానికి ప్రభుత్వాలు మీన మేషాలు లెక్కిస్తుంటాయి. ఒక నిరుద్యోగి పడే వేదన మానసికంగా అంతా ఇంతా కాదు. కళ్ళల్లో వత్తులు వేసుకొని నోటిఫికేషన్‌ల కొరకు సంవత్సరాల తరబడి ఎదురు చూడడం, అనంతరం కళ్ళు కాయలు కాసేలా, కళ్ళల్లో నీరింకిపోయేలా చదవటం చేస్తారు. జాబ్ వస్తే జీవితంలో స్థిరపడి అమ్మానాన్నలను మంచిగా చూసుకోవచ్చన్న స్వార్థం తప్ప ఒక నిరుద్యోగికి ఇంకేముంటుంది. రేపు జాబ్ సాధించిన తరువాత ఇఎమ్ఐలో లోనుతీసి ఒక ఇల్లు కట్టుకుంటారు. అంటే నేటి పెన్షన్‌లు లేని జాబ్‌లో ఎన్నాళ్ళు చేసుకుంటే అన్నాళ్ళు జాబ్. ప్రభుత్వాలు జీతాలతో పాటు ఇచ్చే డి.ఏ.లు, ఎరియర్‌లు లాంటివి వాటికి ఇష్టం ఉంటే ఇస్తాయి..లేకపోతే నానబెడతాయి. అందుకనే అంటాను...ప్రభుత్వాలు ఉచిత పథకాలపై పెట్టే ఖర్చు తగ్గించుకొని, పథకాలను తగ్గించుకొని నిరుద్యోగుల కళ్ళల్లో సంతోషం నింపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ గత ప్రభుత్వాలు ఉచిత పథకాలను చాలానే ఇచ్చాయి. కాని అవి ఓడిపోయాయి. కనుక ఉచిత పథకాల ద్వారా ఓట్లు రావు అన్నది ప్రస్తుత ప్రభుత్వాలు గ్రహించగలగాలి. సంక్షేమం అవసరమే. పేదరికపు రేఖకి దిగువున ఉన్నవారిని ప్రభుత్వాలు ఆదుకోవలసినదే. సంక్షేమం చేయవలసినదే. కాని యువతను రెండో లేదా మూడో ప్రిఫరెన్స్‌గా పెట్టుకుంటే యువత పెడదారిన పడే అవకాశం ఉంది. యువత విలువైన మానవ వనరు. దానిని పాలనలోకి తీసుకొని యువత ఆలో చనలకి పదును పెట్టాలి. లేకపోతే యువత నిర్వీర్యం అవుతుంది.



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

September 2025

**1.** **మహిళలను ఆర్థికంగా శక్తివంతం చేయడానికి ముఖ్యమంత్రి మహిళా ఉపాధి పథకాన్ని ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?**
1. మధ్యప్రదేశ్ 2. రాజస్థాన్
3. బీహార్ 4. ఉత్తర ప్రదేశ్

**2.** **డ్రోన్లు మరియు యాంటీ-డ్రోన్ వ్యవస్థలపై దృష్టి సారించి ఏ దేశం తన అతిపెద్ద ఉమ్మడి సైనిక వ్యాయామం 'కోల్డ్ స్టార్ట్' నిర్వహించబోతోంది?**
1. యునైటెడ్ స్టేట్స్ 2. రష్యా
3. చైనా 4. భారతదేశం

**3.** **ప్రపంచంలో మొట్టమొదటి AI-జనరేటెడ్ జీనోమ్ను సృష్టించిన స్టాన్ఫోర్డ్ మరియు ఆర్క్ ఇన్స్టిట్యూట్ ఏ దేశంలో ఉన్నాయి?**
1. అమెరికా 2. కెనడా
3. జర్మనీ 4. చైనా

**4.** **ఇటీవల 'అహల్యానగర్'గా పేరు మార్చబడిన అహ్మద్నగర్ రైల్వే స్టేషన్ ఏ రాష్ట్రంలో ఉంది?**
1. గుజరాత్ 2. మహారాష్ట్ర
3. మధ్యప్రదేశ్ 4. రాజస్థాన్

**5.** **2028 ప్రపంచ జూనియర్ షూటింగ్ ఛాంపియన్షిప్‌ను ఎవరు నిర్వహిస్తారు?**
1. ఆస్ట్రేలియా 2. చైనా
3. భారతదేశం 4. యుఎస్ఎ

**6.** **జితేంద్ర పాల్ సింగ్ ఇటీవల ఏ దేశానికి భారతదేశ కొత్త రాయబారిగా నియమితులయ్యారు?**
1. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
2. ఇజ్రాయెల్ 3. ఫ్రాన్స్ 4. జర్మనీ

**7.** **ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ను ఈ క్రింది ఏ రాష్ట్రంలో నిర్మిస్తారు?**
1. గుజరాత్ 2. ఒడిశా
3. మహారాష్ట్ర 4. ఉత్తర ప్రదేశ్

**8.** **T-20 అంతర్జాతీయ క్రికెట్లో 100 వికెట్లు తీసిన తొలి భారతీయుడు ఎవరు?**
1. జస్ప్రీత్ బుమ్రా 2. యుజ్వేంద్ర చాహల్
3. భువనేశ్వర్ కుమార్ 4. అర్ష్దీప్ సింగ్

**9.** **ఆత్మనిర్భర్ భారత్ చొరవ కింద భారతదేశం ఆఫ్రికాలో తన మొదటి రక్షణ తయారీ కర్మాగారాన్ని ఏ దేశంలో ప్రారంభిస్తుంది?**
1. మొరాకో 2. కెన్యా
3. నైజీరియా 4. ఘనా

**10.** **సెప్టెంబర్ 17వ తేదీని సంతాప దినంగా ప్రకటించిన దేశం ఏది?**
1. భారతదేశం 2. నేపాల్
3. పాకిస్తాన్ 4. బంగ్లాదేశ్

**11.** **ఉజ్బెకిస్తాన్లో జరిగిన గ్రాండ్ స్విస్ చెస్ టోర్నమెంట్ 2025 ను గెలుచుకున్న ఆటగాడు ఎవరు?**
1. వైశాలి రమేష్బాబు 2. విదిత్ గుజరాతీ
3. అనీష్ గిరి 4. మాగ్నస్ కార్ల్సెన్

**12.** **పసిఫిక్ రీచ్ 2025 (XPR- 25) సైనిక వ్యాయామం ఏ దేశంలో ప్రారంభించబడింది?**
1. సింగపూర్ 2. మలేషియా
3. ఫిలిప్పీన్స్ 4. ఆస్ట్రేలియా

**13.** **ఇటీవల, మారిషస్ కోసం భారతదేశం ఎన్ని మిలియన్ డాలర్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించింది?**
1. 680 మిలియన్ డాలర్లు
2. 685 మిలియన్ డాలర్లు
3. 690 మిలియన్ డాలర్లు
4. 695 మిలియన్ డాలర్లు

**14.** **ఇటీవల, ఏ దేశానికి చెందిన మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీలా కర్కి ఆ దేశ కొత్త ప్రధానమంత్రిగా నియమితులయ్యారు?**
1. భారతదేశం 2. నేపాల్
3. భూటాన్ 4. శ్రీలంక

**15.** **ఏ సంవత్సరం నాటికి భారతదేశం నికర-సున్నా ఉద్గారాలను సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది?**
1. 2040 2. 2050 3. 2070 4. 2060

| | | | | |
|---|---|---|---|---|
| **జవాబులు :** 1)3 | 2)4 | 3)1 | 4 ) 2 | |
| 5)1 | 6)2 | 7)1 | 8)4 | 9 ) 1 |
| 10)2 | 11)1 | 12)1 | | |
| 13)1 | 14)2 | 15)3 | | |



N.Jagadeesh,
Content Writer
V. J. Study Circle




# ఇండియన్‌పాలిటీ

# భారత ఉపరాష్ట్రపతి

**భారత నూతన ఉపరాష్ట్రపతిగా సి. పి. రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం చేశారు. 12 సెప్టెంబర్ 2025 నుంచీ 5 సంవత్సరాలు ఆయన పదవిలో ఉంటారు. ఈ నేపథ్యంలో ఉపరాష్ట్రపతి పదవికి సంబంధించిన వివరాలు తెలుసుకుందాం.....**

భారత రాజ్యాంగంలో ఐదవ భాగంలో ఆర్టికల్ 52 నుండి 151వరకు కేంద్ర ప్రభుత్వం గురించి తెలుపుతుంది. ఆర్టికల్ 63 నుండి 69వరకు భారత ఉపరాష్ట్రపతి గురించి తెలుపుతుంది. భారత రాజ్యాంగ రచనా సంఘం మొదట ఉపరాష్ట్రపతి పదవిని కల్పించలేదు. రాజ్యాంగ పరిషత్తు ముఖ్య సలహాదారుడైన బి ఎన్ రావు చొరవ తీసుకొని రాష్ట్రపతి మరణించిన లేదా సెలవు తీసుకున్న లేదా విధులు నిర్వర్తించే పరిస్థితి లేకపోయినా కొత్త రాష్ట్రపతి ఎన్నిక అయ్యేంతవరకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పార్లమెంట్ లోని సభాధ్యక్షులు ఒక కమిషన్‌గా ఏర్పడి కేంద్ర ప్రభుత్వ పరిపాలన కొనసాగించాలని సూచించారు. ఆ తర్వాత జరిగిన చర్చలలో కామత్ కృషి వల్ల ఈ పదవిని ఏర్పాటు చేశారు.

- భారత రాజ్యాంగంలో ఐదవ భాగంలో ఆర్టికల్ 63 నుండి 69 వరకు ఉపరాష్ట్రపతి కి సంబంధించిన సమగ్రమైన వివరణ ఉంది.
- భారత ఉపరాష్ట్రపతి పదవిని రాజ్యాంగ నిర్మాతలు "అమెరికా దేశం" నుండి స్వీకరించారు.
- టికే తోపే మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత ఉపరాష్ట్ర పదవిని" బ్రిటిష్ యువరాజు"తో పోల్చారు.
- భారత ఉపరాష్ట్రపతి పదవిని అమెరికా దేశ ఉప అధ్యక్షుని పదవితో పోల్చవచ్చు.
- భారత రాజ్యాంగం రాష్ట్రపతికిచ్చినంత గొప్ప గౌరవం ఇవ్వకపోయినా ఈ ఉపరాష్ట్రపతి పదవి ఉపయోగకరమైనది మరియు ప్రతిష్టాత్మకమైనది అని ఎం.వి. ఫైలీ అనే రాజ్యాంగ నిపుణుడు పేర్కొన్నాడు.
- **ఉపరాష్ట్రపతి హోదా:-**
  భారత ఉపరాష్ట్రపతి దేశంలో ద్వితీయ పౌరుడు. భారత రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడ్డ సందర్భంలో 6 నెలల వరకు తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరిస్తాడు. ఒకవేళ భారత రాష్ట్రపతి దీర్ఘకాలికంగా అస్వస్థతకు గురైనప్పుడు 6 నెలల కంటే ఎక్కువ కాలం తాత్కాలిక రాష్ట్రపతిగా ఉపరాష్ట్రపతి ఉండవచ్చు.
- **ఉప రాష్ట్రపతి అర్హతలు:-**
  ఆర్టికల్ 66(3) భారత ఉపరాష్ట్రపతి అర్హతలను పేర్కొంటుంది. భారత పౌరుడై ఉండాలి. 35 సంవత్సరాలు వయసు నిండిన వాడై ఉండాలి. రాజ్యసభ సభ్యునికి కావలసిన ఇతర అర్హతలు కలిగి ఉండాలి. మతిస్థిమితం గలవాడై ఉండాలి. లాభసాటి ప్రభుత్వ ఉద్యోగంలో ఉండకూడదు.
- **ఉపరాష్ట్రపతి షరతులు:-**ఉపరాష్ట్రపతి పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థి నామినేషన్ పత్రాన్ని, ఉపరాష్ట్రపతిని ఎన్నుకునే ఎన్నికల గణంలోని 20 మంది సభ్యులు ప్రతిపాదించాలి. మరొక 20 మంది సభ్యులు బలపరచాలి. అలాగే 15 వేల రూపాయలు ధరావత్తు చెల్లించాలి.
- **ఉపరాష్ట్రపతి ఎన్నిక:-**
  భారత రాజ్యాంగం ఆర్టికల్ 66 (1) ప్రకారం భారత ఉపరాష్ట్రపతి ఎన్నికలు ఎన్నికల కమిషన్ నిర్వహిస్తుంది. దీనికి లోక్‌సభ సెక్రటరీ జనరల్ గాని రాజ్యసభ సెక్రటరీ జనరల్ గాని రిటర్నింగ్ ఆఫీసర్ గా వ్యవహరిస్తారు. ఉపరాష్ట్రపతిని ఎన్నికల గణం నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతి ప్రకారం ఎన్నుకుంటుంది. ఈ ఎన్నికల గణంలో పార్లమెంట్ ఉభయ సభల సభ్యులు ఉంటారు. అనగా పార్లమెంట్ ఉభయ సభలకు ఎన్నికైన సభ్యులతో పాటు ఉభయసభలకు నియామక సభ్యులకు కూడా అవకాశం ఉంటుంది. మౌలిక రాజ్యాంగం ప్రకారం పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ఉపరాష్ట్రపతిని ఎన్నుకునే ఏర్పాటు ఉండేది. కానీ 11వ రాజ్యాంగ సవరణ 1961 ద్వారా ఉపరాష్ట్రపతిని ఉభయసభలు వేరువేరుగా ఎన్నుకుంటాయి.
- **ఉపరాష్ట్రపతి ప్రమాణస్వీకారం:-**
  ఆర్టికల్ 69 ప్రకారం భారత ఉపరాష్ట్రపతి పదవి చేపట్టే ముందు ప్రమాణం చేయాలి. దీనిని రాష్ట్రపతి నిర్వహిస్తారు. ఒకవేళ రాష్ట్రపతి లేకపోతే అతడు సూచించిన వ్యక్తి నిర్వహిస్తారు.
- **ఉపరాష్ట్రపతి పదవీకాలం:-**
  ఆర్టికల్ 67 ప్రకారం ఉపరాష్ట్రపతి పదవిలోకి ప్రవేశించిన రోజు నుండి ఐదు సంవత్సరాలు పదవిలో కొనసాగుతారు. రాజ్యాంగం ప్రకారం ఒక వ్యక్తి ఉపరాష్ట్రపతిగా ఎన్నిసార్లైనా పోటీ చేయవచ్చు. కానీ సాంప్రదాయం ప్రకారం రెండుసార్లుకు మించి పోటీ చేయరాదు.
- **ఉపరాష్ట్రపతి రాజీనామా:-**ఆర్టికల్ 67(%ఖ%) భారత ఉపరాష్ట్రపతి రాజీనామా పత్రాన్ని రాష్ట్రపతికి ఇస్తాడు.
- **ఉపరాష్ట్రపతి జీతభత్యాలు:-**భారత ఉపరాష్ట్రపతి కి ఎలాంటి జీతం ఉండదు. కానీ రాజ్యసభ చైర్మన్ హోదాలో స్పీకర్‌తో సమానంగా వేతనం తీసుకుంటాడు. ప్రస్తుతం భారత ఉపరాష్ట్రపతి జీతం నాలుగు లక్షలు. ఉపరాష్ట్రపతి జీతభత్యం భారత సంఘటిత నిధి నుండి చెల్లించబడుతుంది. ఆర్థిక అత్యవసర పరిస్థితి సందర్భంలో మినహా పదవీకాలంలో జీతభత్యాన్ని తగ్గించే అవకాశం లేదు.
- **ఉపరాష్ట్రపతి తొలగింపు విధానం:-**
  ఆర్టికల్ 67(బి)లో పేర్కొన్న పద్ధతి ప్రకారం ఉపరాష్ట్రపతిని తొలగిస్తారు. ఇది మహాభియోగ తీర్మాన ప్రక్రియ కాదు. ఒక సాధారణ పద్ధతి. ఉపరాష్ట్రపతిని తొలగించడానికి ప్రత్యేక కారణాలను రాజ్యాంగంలో ప్రస్తావించలేదు. కానీ రాజ్యాంగ ఉల్లంఘన అనే కారణం మీద తొలగించవచ్చు. తొలగించే తీర్మానాన్ని మొదట రాజ్యసభలో మాత్రమే ప్రవేశపెట్టాలి. 14రోజుల్లో ముందస్తు నోటీసు ఇవ్వాలి. ఈ తీర్మానాన్ని రాజ్యసభ మొత్తం సభ్యులలో మెజార్టీ సభ్యులు ఆమోదించి, ఆ తరువాత లోక్ సభ కూడా ఈ తీర్మానాన్ని అంగీకారం తెలిపితే ఉపరాష్ట్రపతి తొలగించబడతాడు. (కానీ రాష్ట్రపతిని తొలగించడానికి మహాభియోగ తీర్మానం మాత్రం ఏ సభలోనైనా ప్రవేశ పెట్టొచ్చు) ఉపరాష్ట్రపతిని తొలగించే తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పుడు అతడు రాజ్యసభ సమావేశానికి అధ్యక్షత వహించవచ్చు. తన అభిప్రాయాన్ని చెప్పవచ్చు. కానీ తనకు ఎలాంటి ఓటు హక్కు ఉండదు. ఉపరాష్ట్రపతి తాత్కాలిక రాష్ట్రపతికి వ్యవహరిస్తున్న సందర్భంలో అతనిని తొలగించే వీలులేదు.
- **ఉపరాష్ట్రపతి ఎన్నిక వివాదం:-**ఆర్టికల్ 71 ప్రకారం రాష్ట్రపతి మరియు ఉపరాష్ట్రపతి కి ఈ నిబంధన సమానంగా వర్తిస్తాయి. ఎన్నికల పిటిషన్ పై నియోజక గణంలోని 10 మంది సభ్యులు సంతకం చేయాలి. ఉపరాష్ట్రపతి ఎన్నిక వివాదాన్ని సుప్రీంకోర్టు పరిష్కరిస్తుంది.
- **రాష్ట్రపతి - ఉపరాష్ట్రపతి ఎన్నిక పద్ధతిలో పోలికలు:-**
  రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి ఎన్నిక పద్ధతి ఒకే విధంగా ఉంటుంది. ఎన్నుకునే నియోజక గణంలో మాత్రమే తేడా ఉంటుంది. పార్లమెంట్లో ఎన్నికైన సభ్యులు మరియు రాష్ట్ర విధాన సభలకు ఎన్నికైన సభ్యులు రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటర్లుగా ఉంటారు. కానీ భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పార్లమెంట్ సభ్యులు నియామక సభ్యులు మాత్రమే పాల్గొంటారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాష్ట్రవిధాన సభ్యులు పాల్గొనరు. ఉపరాష్ట్రపతి అధికార బాధ్యతలు ప్రధానంగా రాజ్యసభకు అధ్యక్షత వహించడం వరకే పరిమితం.




- **ఉపరాష్ట్రపతి పదవీ ఖాళీ ఏర్పడే పద్ధతి:-**
  పదవీకాలం పూర్తయినప్పుడు,రాజీనామా చేసినప్పుడు, తొలగించినప్పుడు, సుప్రీంకోర్టు ఉపరాష్ట్రపతి ఎన్నిక తీర్పు చెల్లదని చెప్పినప్పుడు, మరణించినప్పుడు. ఉపరాష్ట్రపతి పదవీ కాళీ ఏర్పడుతుంది.
- **ఉపరాష్ట్రపతి అధికారాలు:-**
  ఆర్టికల్ 64 ప్రకారం భారత ఉపరాష్ట్రపతి రాజ్యసభకు హోదా రిత్యా అధ్యక్షుడుగా వ్యవహరిస్తాడు. భారత ఉపరాష్ట్రపతి రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడ్డ సందర్భంలో ఆర్టికల్ 65 ప్రకారం 6 నెలల వరకు తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించడం జరుగుతుంది. ఈ సందర్భంలో రాష్ట్రపతికి లభించే అన్ని సదుపాయాలు ఇతనికి కల్పించబడతాయి. ఉపరాష్ట్రపతి పదవి రీత్య రాజ్యసభకు అధ్యక్షుడు. ఈ హోదాలోని రాజ్యసభ సమావేశాలకు అధ్యక్షత వహిస్తాడు. సభా సమావేశాలు నిర్వహిస్తాడు. పార్లమెంట్ సంస్థలతో రాజ్యసభ జరిపే అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు ఉపరాష్ట్రపతి పేరుతోనే జరుగుతాయి. ఉపరాష్ట్రపతి రాజ్యసభలో సభ్యులు కానందు వల్ల సాధారణ ఓటు హక్కు ఉండదు. కానీ బిల్లులకు అనుకూల, వ్యతిరేక ఓట్లు సమానంగా వచ్చినప్పుడు నిర్ణాయిక ఓటు హక్కు ను వినియోగిస్తాడు. పైన పేర్కొన్న విధులేకాక ఉపరాష్ట్రపతి కొన్ని రాజ్యాంగేతర విధులను కూడా నిర్వహిస్తాడు. భారతరత్న మరియు పద్మ అవార్డుల కమిటీకి అధ్యక్షుడిగా, దేశంలో కొన్ని విశ్వవిద్యాలయాలకు ఛాన్సలర్గా వ్యవహరిస్తారు. రాజ్యాంగపరంగా రాష్ట్రపతి తర్వాత ఉపరాష్ట్రపతి ద్వితీయ స్థానం కలిగి ఉంటాడు.
- **ఉపరాష్ట్రపతి స్థానం:-**
  రాజ్యాంగపరంగా ఉపరాష్ట్రపతికి ఎక్కువ అధికారాలు విధులు సంక్రమించలేదు. అమెరికా అధ్యక్షునితో పోలిస్తే భారత ఉపరాష్ట్రపతి పదవి చాలా అప్రధానమైనది. అమెరికా అధ్యక్ష పదవి అనుకోకుండా ఖాళీ ఏర్పడితే, మిగిలిన కాలానికి అమెరికా ఉపాధ్యక్షుడు అధ్యక్షుడిగా వ్యవహరిస్తాడు. భారతదేశంలో ఉపరాష్ట్రపతి గరిష్టంగా 6నెలలు మాత్రమే రాష్ట్రపతిగా వ్యవహరిస్తారు.

**ఇతర అంశాలు:-**

- ఎక్కువ కాలం ఉపరాష్ట్రపతిగా పనిచేసిన వారు - డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్.
- రెండుసార్లు ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వారు -డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, హమీద్ అన్సారీ
- అతి తక్కువ కాలం ఉపరాష్ట్రపతిగా పనిచేసిన వారు -వి .వి .గిరి
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉండి తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలను నిర్వహించిన ఏకైక వ్యక్తి - జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా
- భారతదేశంలో కేంద్రంలో ఏర్పడిన మొదటి కాంగ్రెస్ ఇతర ప్రభుత్వం చే ప్రమాణ స్వీకారం చేసిన ఏకైక భారత ఉపరాష్ట్రపతి -బీడీ. జెట్టి(తాత్కాలిక రాష్ట్రపతి)
- తొలి దళిత ఉపరాష్ట్రపతి -కే. ఆర్ .నారాయణన్
- పదవిలో ఉండగా మరణించిన మొదటి ఉపరాష్ట్రపతి -కే.కృష్ణ కాంత్.
- ఉపరాష్ట్రపతి పదవిలో ఉండి రాష్ట్రపతిగా పోటీ చేసి ఓడిపోయిన ఏకైక ఉపరాష్ట్రపతి -బైరాన్ సింగ్ షెకావత్.
- రెండుసార్లు తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించిన వ్యక్తి -జస్టిస్ మహమ్మద్ హిదయాతుల్లా.
- ఏకగ్రీవంగా ఎన్నికైన ఉపరాష్ట్రపతులు -డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, మమ్మద్ హిదయాతుల్లా, శంకర్ దయాల్ శర్మ.
- అత్యధిక మెజార్టీతో ఎన్నికైన ఉపరాష్ట్రపతి -కె .ఆర్. నారాయణన్.
- ఉపరాష్ట్రపతిగా ఉండి రాష్ట్రపతిగా ఎన్నికైన వ్యక్తులు -డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, జాకీర్ హుస్సేన్, వివి గిరి, ఆర్ వెంకట్రామన్, శంకర్ దయాళ్ శర్మ, కె ఆర్ నారాయణన్ .
- ఏ రూపంలో కూడా రాష్ట్రపతి పదవిని అలంకరించని ఉపరాష్ట్రపతులు - గోపాల స్వరూప్ పాథక్, బిడి.జెట్టీ, కే .కృష్ణ కాంత్, బైరాన్ సింగ్ షెకావత్, హమీద్ అన్సారీ.
- ఎక్కువమంది ఉపరాష్ట్రపతులను అందించిన రాష్ట్రం -తమిళనాడు.
- తన నియమించబడిన పదవికి(అంటేఉప రాష్ట్రపతి) జీతం, జీతాలు పొందని ఏకైక అధికారి ఆయన.

**నరేష్ జాటోత్ .**
**రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు.**
**ప్రభుత్వ డిగ్రీ కళాశాల,**
**రామన్నపేట**



# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారం తరువాయి....)

**వలస – నష్టాలు (డిజడ్వాంటేజెస్ ఆఫ్ మైగ్రేషన్) :**

- శ్రామికులు వివిధ ప్రాంతాల నుండి పట్టణాలకు / నగరాలకు తరలిపోవడం వలన కొన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొన్ని లోపాలు/ప్రతికూల ఫలితాలు కూడా ఉన్నాయి.
- **ప్రతికూల వాతావరణం :** కార్మికులు గ్రామాల నుండి పట్టణాలకు వలసపోవటం వలన, గ్రామీణ వాతావరణం పట్టణ వాతావరణానికి పూర్తి భిన్నంగా ఉంటుంది. అటువంటి భిన్న వాతావరణానికి అలవాటు పడలేక అనేక ఇబ్బందులు (క్రమశిక్షణ, భాష, ఆచార వ్యవహా రాలు, అలవాట్లు) ఎదుర్కొనవలసి ఉంటుంది.
  ఉదా : దక్షిణ భారతదేశానికి, ఉత్తర భారత దేశానికి వాతావరణం పూర్తి భిన్నంగా ఉంటుంది.
- **ప్రతికూల పరిస్థితులు :** గ్రామీణ ప్రాంతాల్లో (కార్మికులు) శ్రామికులు స్వేచ్ఛాయుత వాతావరణంలో పనిచేస్తే, పట్టణాలు / నగరాలు / పరిశ్రమలలో కార్మికులు నిర్బంధంగా క్రమశిక్షణతో పనిచేయాలి. అంటే స్వేచ్ఛాయుత వాతావరంలో పని చేయాలి. అంటే నిబంధనలకు లోబడి అంటే పనిగంటలు అధికంగా, క్రమబద్ధంగా పనిచేయడం వలన వారిలో పని ఒత్తిడి, మానసిక ఒత్తిడి పెరుగుతుంది.
- **కార్మికుల సామర్థ్యం తగ్గుదల :** గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణాలు / నగరాల్లో పరిశ్రమల్లో శ్రామికులు నిర్ణీత పరిమితులు, నిబంధనలకు లోబడి పని చేయవలసి ఉంటుంది. ఫలితంగా శ్రామికుల శారీరక మానసిక సామర్థ్యం పై ప్రతికూల ప్రభావం ఏర్పడుతుంది.
- **కార్మికుల సృజనాత్మకత శక్తి తగ్గుతుంది :** వలస కార్మికులు పారిశ్రామిక యాజమాన్యం ఆధీనంలో అదుపు ఆజ్ఞలలో వారి ఆదేశాల మేరకే పనిచేయాలి. అంతేగాని కార్మికుల ఆలోచన, అభిప్రాయాలకు తావుండదు. ఫలితంగా కార్మికుల ఆలోచన, సృజనాత్మకత శక్తి క్రమంగా తగ్గుతుంది.
- **యాజమాన్యం – కార్మికులకు మధ్య ఘర్షణ :** పారిశ్రామిక యాజమాన్యాలు అధిక లాభార్జనను ఆశించి, వలస కార్మికులకు తక్కువ వేతనాలు ఇస్తారు. ఈ అల్ప వేతనాలు కార్మికుల కనీస జీవితావసరాలకు సరిపోవు. ఫలితంగా యాజమాన్యాలకు కార్మికులకు మధ్య ఘర్షణ అంటే దర్నాలు, సమ్మెలు, లాకౌట్‌లు జరుగుతాయి.
- **కార్మిక సంఘాల వృద్ధి కుంటుపడటం :** వలస కార్మికులు వివిధ ప్రాంతాలకు, రాష్ట్రాలకు, దేశాలకు చెందినవారు కావటం వలన వారిమధ్య భాష, ఆచారాలు, అలవాట్లు, సంస్కృతులలో భేదాలు ఉండటం వలన వారిమధ్య అవగాహన లోపం ఏర్పడి వారి మధ్య ఏర్పడే కార్మిక సంఘాల వృద్ధి కుంటుపడుతుంది.
- **సాంకేతిక నైపుణ్యం తక్కువ :** కొంతమంది వలస కార్మికులు నేరుగా పారిశ్రామిక రంగంలోకి రావడం జరుగుతుంది. వారికి ఏ మాత్రం సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం లేకపోవటం వలన యంత్రాల నిర్వహణ సమర్థవంతంగా లేక ఉత్పత్తి ఆశించిన స్థాయిలో ఉండదు.
- **శ్రామిక శక్తి వృధా అవుతుంది :** కొంతమంది వలస కార్మికులు గమ్యస్థానంలో ఎటువంటి ముందస్తు ఉపాధి అవకాశాలు లేకుండా వస్తారు. వారు ఉద్యోగ అన్వేషణలో కొంతకాలం వృధా అవుతుంది.
- మరికొంతమంది వలసదారులు గ్రామాల నుండి పట్టణాలకు రావటం వలన వాతావరణం పడక తరచు అస్వస్తతకు గురికావటం, గమ్యస్థాన పరిస్థితులకు అలవాటు పడక తరచూ గ్రామాలకు వెళ్ళిరావటం వలన విలువైన కాలం వృధా కావటమే కాకుండా శ్రామిక శక్తి కూడా వృధా అవుతుంది.
- **సౌకర్యాల కొరత :** గ్రామాల నుండి పట్టణాలు/ నగరాలకు వలస రావటం వలన నగరీకరణ జరిగినప్పటికీ అక్కడ కనీస మౌలిక సదుపాయాలు కొరత, గృహ సంబంధ సమస్యలు మంచినీటి కొరత, మురికివాడలు, ముఖ్యంగా ప్రాథమిక అవసరాలు అనగా విద్య, వైద్యం, ఆరోగ్య సదుపాయాలు లేక ఇబ్బందులు గురి అవుతారు.
- **ఉమ్మడి కుటుంబం విచ్ఛిన్నం :** వలసలలో ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుండి ఉంటాయి. దీనివలన గ్రామాలలోని ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం అవుతాయి.
- వలసల వలన సంస్కృతి వ్యాప్తి చెందటమే కాకుండా నశిస్తుంది కూడా.
- వలసల వలన సాంస్కృతిక విచ్ఛిన్నం, విభేదాలు



## వలస – నష్టాలు

ఏర్పడి జాతి, మతపరమైన యుద్ధాలు కూడా జరుగుతాయి.
- వలసలు ఎక్కువ గ్రామీణ ప్రాంతాల నుండి ఉంటాయి. తద్వారా గ్రామాలలోని చిన్న, కుటీర, లఘు పరిశ్రమలు కుంటుపడతాయి.
- వలసలు జాతీయంగానే కాకుండా అంతర్జాతీయంగా కూడా ఉంటాయి. ఒక దేశాభివృద్ధిలో అంతర్గత వలస కంటే అంతర్జాతీయ వలసవలన ప్రతికూల ప్రభావం ఏర్పడుతుంది.

**నమూనా ప్రశ్నలు**

**1. వలస గురించి ఈ క్రింది వాటిలో సరైనది ఏది?**
ఎ. వలస అనేది సాధారణంగా మానవులలో తమ జీవనోపాధి కోసం జరిగే గమనం
బి. వలస అనేది ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయపరమైన అంశం.
సి. వలస అనేది మానవులు, జంతువులు, పక్షులు, చేపలు మొదలగు వాటి గమనం.
డి. పైవన్నీ

**2. మైగ్రేషన్ అనేది ఆంగ్లపదం. మైగ్రేషన్ అనేది ఏ భాషా పదం నుండి ఉద్భవించినది?**
ఎ. గ్రీకు బి. లాటిన్
సి. ఫ్రెంచ్ డి. రష్యన్

**3. ఒక భౌగోళిక యూనిట్‌కు మరొక భౌగోళిక యూనిట్‌కు మధ్య జరిగే కదలికను వలస అని నిర్వచించినది ఎవరు?**
ఎ. డోనాల్డ్ బోగ్ బి. యుఎన్ఓ నిపుణులు
సి. ఎ & బి డి. ఏదీకాదు

**4. ప్రజల నివాస మార్పు దేశ భౌగోళిక సరిహద్దు లోపల జరిగితే దానిని ఏమంటారు?**
ఎ. అంతర్గత వలస బి. ప్రదేశపు వలస
సి. ప్రాంతీయ వలస డి. ఏదీకాదు

**5. గ్రామీణం నుండి పట్టణానికి జరిగే వలసను అభివృద్ధి చేసినది ఎవరు?**
ఎ. హరిస్ బి. టోడారో
సి. ఎ & బి డి. ఏదీకాదు

**6. పట్టణం నుండి పట్టణానికి జరిగే వలసను ఏమంటారు?**
ఎ. సేమ్ మైగ్రేషన్ బి. స్టెప్ మైగ్రేషన్
సి. లో మైగ్రేషన్ డి. హై మైగ్రేషన్

**7. గ్రామాల నుండి పట్టణాలకు శాశ్వతంగా వలస వెళ్తే దానిని ఏ వలస అంటారు?**
ఎ. ట్రాన్స్‌లోకేటరీ వలస బి. సోపాన వలస
సి. చక్రీయ వలస డి. పైవన్నీ

**8. భారతీయ ఉన్నత విద్యావంతులు యుఎస్ఏ, యుకె, కెనడా, ఆస్ట్రేలియా వెళ్ళే వారిని ఏమంటారు?**
ఎ. ఇమిగ్రెంట్స్ బి. ఎమిగ్రెంట్స్
సి. నికర వలస డి. పైవన్నీ

**9. అంతర వలస మొట్టమొదట ఎప్పుడు ఉపయోగించబడినది?**
ఎ. 1942 బి. 1943
సి. 1952 డి. 1953

**10. కరువులు, కాటకాలు, వరదలు, భూకంపాలు మొ॥ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు ఏర్పడే వలసను ఏమంటారు?**
ఎ. శృంఖ వలస బి. మేధావుల వలస
సి. శరణార్థవలస డి. దుర్భిక్షపు వలస

**11. జనాభాలో సాంస్కృతిక వ్యాపనం, సాంఘిక సమగ్రతకు తోడ్పడే సాధనమే వలస అని నిర్వచించినది ఎవరు?**
ఎ. ఆడమ్ స్మిత్
బి. యుఎన్ఓ నిపుణులు సి. డోనాల్డ్ బోగ్
డి. మార్షల్

**12. ప్రజల నివాస మార్పు దేశ భౌగోళిక సరిహద్దులు దాటితే దానిని ఏమంటారు?**
ఎ. అంతర్గత వలస బి. అంతర్జాతీయ వలస
సి. శృంఖవలస డి. సోపాన వలస

**13. పట్టణం నుండి గ్రామీణానికి జరిగే వలసను ఏమంటారు?**
ఎ. పుష్ బాక్ బి. రివర్స్ మైగ్రేషన్
సి. ఎ & బి డి. ఏదీకాదు

**14. తమ గ్రామ ఆధారాన్ని వదులుకోకుండా ఒకే పట్టణానికి అనేకసార్లు వలస వెళ్తే దానిని ఏమంటారు?**
ఎ. చక్రీయ వలస బి. ట్రాన్స్‌లోకేటరీ వలస
సి. దుర్భిక్షవలస డి. ఏదీకాదు

**15. చిన్నచిన్న నివాస ప్రాంతాలనుండి పెద్ద నివాస ప్రాంతాలకు గమనం చెందటాన్ని ఏమంటారు?**
ఎ. శృంఖ వలస బి. సోపాన వలస
సి. ఎ & బి డి. దశవలస

**16. ఒక కుటుంబం నుండి మొదట ఒక వ్యక్తి వలస వెళ్ళి స్థిరపడిన తరువాత క్రమక్రమంగా మొత్తం కుటుంబం వెళ్ళటాన్ని ఏ వలస అంటారు?**
ఎ. దశవలస బి. శృంఖవలస
సి. మేధావులవలస డి. ఎ & బి

**17. ఉన్నత విద్యావంతులు, అధిక నైపుణ్యత గలవారు వెనుకబడిన దేశాల నుండి అభివృద్ధి చెందిన దేశాలకు గమనం చేయడాన్ని ఏ వలస అంటారు?**
ఎ. మేధావుల వలస బి. బ్రెయిన్ డ్రైన్
సి. దశ వలస డి. ఎ & బి

18. శరణార్థి (రిఫ్యూజీ) అంటే
ఎ. మతపర పరిస్థితులు, రాజకీయ పరిస్థితుల వలన ప్రదేశ గమనం
బి. భయంతో గాని, జాతి, మతం, రాజకీయ కారణాలతో ఇతర దేశాలలోని వారు తమస్వప్రాంతానికి రావడం.
సి. ఎ & బి.
డి. ఏదీకాదు.

**19. విదేశీ యాత్రికులు మన దేశంలోకి వచ్చే వలసలను ఏమంటారు?**
ఎ. ఎమిగ్రేషన్ బి. ఇమ్మిగ్రేషన్
సి. ఇమ్మిగ్రెంట్స్ డి. బి & సి

**20. వలస అనేది**
ఎ. ఆర్థిక అంశం బి. సామాజిక అంశం
సి. సాంస్కృతిక అంశం
డి. రాజకీయ అంశం ఇ. పైవన్నీ


**21. అంతర్గత వలసను తెలుసుకొనుటకు క్రింది వానిలో వేటినిపరిగణనలోనికి తీసుకుంటారు?**
ఎ. పాస్‌పోర్ట్ బి. వీసా
సి. జనాబా లెక్కలు డి. ఏదీకాదు

**22. ఒక సంవత్సర కాలంలో ఒక ప్రాంతంలో 1000 మంది జనాభాకు ఎంతమంది వలస వచ్చిన వారిని తెలియజేసేది?**
ఎ. వలస రేటు
బి. అంతర వలస రేటు
సి. బాహ్య వలస రేటు
డి. నికర వలస రేటు

**జవాబులు :**
1)డి, 2)బి, 3)బి, 4)ఎ, 5)సి, 6)బి, 7)ఎ, 8)బి, 9)ఎ, 10)డి, 11)సి, 12)బి, 13)సి, 14)ఎ, 15)బి, 16)బి, 17)డి, 18)సి, 19)డి 20) ఇ, 21)సి, 22)బి.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.




# అజరామరం.. ఆచరణీయం...గాంధీమార్గం

అక్టోబరు 2
మహాత్మాగాంధీ జయంతి
సందర్భంగా...

**సత్యాగ్రహ మంత్రంతో, అహింసే ఆయుధంగా రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, ప్రపంచ చరిత్రలో రక్తరహిత విప్లవంతో శాంతియుతంగా స్వాతంత్ర్య సముపార్జన గావించిన జాతిపిత మహాత్మాగాంధీ జన్మదినమైన అక్టోబరు 2 భారత జాతికి పర్వదినం. గాంధీజీ బోధనలు సదా ఆచరణీయం. ఆయన బాటలో పయనిస్తే ద్వేషాలు, విద్వేషాలు వీడి ప్రపంచ ప్రజలంతా సోదరభావంతో, సుఖశాంతులతో జీవించవచ్చు.**

ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన అతికొద్ది మంది మహానీయుల్లో ముందుగా చెప్పుకొనే పేరు మహాత్మా గాంధీదే. ఒక వ్యక్తి ద్వారా శాంతియుతపద్ధతిలో పరాయి పాలన నుండి విముక్తి పొందటం ప్రపంచ చరిత్రలో అరుదు. అటువంటి అరుదైన గౌరవం గాంధీజీ ద్వారా మనదేశానికి దక్కింది. ఇందుకు ఆయన ప్రవచించిన పలు సిద్ధాంతాలు దోహదపడ్డాయి. ఆయన బోధనలు గాంధీయిజంగా ప్రఖ్యాతిగాంచాయి.

## జననం, విద్య :

మహాత్మా గాంధీ 1869 అక్టోబర్ 2వ తేదీన గుజరాత్ రాష్ట్రంలోని పోర్‌బందరులో జన్మించారు. ఆయన అసలు పేరు మోహన్‌దాస్ కరమ్ చంద్ గాంధీ. భార్యపేరు కస్తూరిబా. గాంధీ 1888 సెప్టెంబర్ 4వ తేదీన న్యాయ శాస్త్రాన్ని చదివేందుకు లండన్‌కు వెళ్లారు. 1891 జనవరిలో లా పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడు. అదే ఏడాది జూన్‌లో హైకోర్టులో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. 1893 ఏప్రిల్‌లో ఒక ఏడాది ఒప్పందం మీద దక్షిణాఫ్రికాలో పని చేసేందుకు ఆ దేశానికి వెళ్లారు. నాడు ఆ దేశం బ్రిటీష్ అధీనంలో ఉండేది.

## దక్షిణాఫ్రికాలో గాంధీజీ విజయాలు :

దక్షిణాఫ్రికాకు గాంధీజీ వెళ్లటం గాంధీజీ జీవితంలో ఓ కీలక మలుపు. ఆ దేశం ఆయన భవిష్యత్ ప్రయోగాలకు ఒక వేదికలా ఉపయోగపడింది. అక్కడ సంభవించిన కొన్ని సంఘటనల ఫలితంగా గాంధీజీకి సత్యాగ్రహం లాంటి స్పష్టమైన సిద్ధాంతాలు ఏర్పడ్డాయి.

దక్షిణాఫ్రికాకు వెళ్లిన గాంధీజీ స్థానిక భారతీయులు పడుతున్న కష్టాలను చూసి చలించిపోయాడు. వర్ణ వివక్ష పేరుతో భారతీయులను క్షోభకు గురిచేస్తున్న బ్రిటీష్ వారిపై శాంతియుత పోరాటాన్ని చేయాలని నిర్ణయించుకున్నాడు. 1894 ఆగస్టులో నాటల్ ఇండియన్ కాంగ్రెస్‌ను స్థాపించాడు. భారతీయ మైనారిటీల జీవన పరిస్థితులను మెరుగుపర్చాడు. ప్రాథమిక మానవ హక్కుల కోసం అహింసా విధానం 'సత్యాగ్రహాన్ని' ప్రవేశపెట్టాడు. 1915 జనవరిలో మనదేశానికి తిరిగి వచ్చాడు.

## గాంధీ రంగ ప్రవేశం

1915లో భారత జాతీయ ఉద్యమ సమయంలో మితవాద నాయకుడు గోపాలకృష్ణ గోఖలే మరణం, 1920లో అతివాద నాయకుడు తిలక్ మరణంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నీరుకారి కొత్త నాయకత్వానికై ఎదురు చూస్తున్న సమయంలో భారత జాతీయ ఉద్యమానికి నాయకత్వం వహించి, గాంధీ రంగ ప్రవేశం చేశారు.

## స్థానిక, జాతీయ ఉద్యమాలు :

1915 మేలో గాంధీజీ అహ్మదాబాద్‌లో సత్యాగ్రహ ఆశ్రమాన్ని స్థాపించాడు. 1917 ఏప్రిల్‌లో చంపారాన్ సత్యాగ్రహాన్ని ప్రారంభించాడు. 1918లో అహ్మదాబాద్ మిల్లు వర్కర్ల అధిక వేతనాల కోసం కృషి చేశాడు. అనంతరం గాంధీజీ మూడు జాతీయ ఉద్యమాలు నిర్వహించాడు. వాటిల్లో మొదటిది సహాయ నిరాకరణ ఉద్యమం. 1919 ఏప్రిల్ 13న జలియన్‌వాలా బాగ్ సంఘటన జరిగింది. 1920-21 మధ్య కాలంలో సహాయ నిరాకరణ ఉద్యమం నిర్వహించాడు. ఉత్తర ప్రదేశ్‌లో చౌరి, చౌరా సంఘటనతో ఉద్యమన్ని నిలిపివేశాడు. తర్వాత ఉప్పు పన్నును విధించినందుకు, నిరసనగా దండి సత్యాగ్రహం (1930-34) నిర్వహించాడు. మనదేశం నుండి ఆంగ్లేయులు వీడి వెళ్లాలంటూ క్విట్ ఇండియా ఉద్యమాన్ని (1942) నిర్వహించాడు. గాంధీజీ నిర్వహించిన ఈ ఉద్యమాలు స్వాతంత్ర సంపాదనలో కీలక పాత్ర పోషించాయి.

## రచనలు, పత్రికలు :



ఆయన 'మై ఎక్స్‌పెరిమెంట్స్ విత్ ట్రూత్' అన్న ఆత్మకథను రచించాడు. హింద్ స్వరాజ్, సత్యాగ్రహ ఇన్ దక్షిణ ఆఫ్రికా, డిస్‌కోర్సెస్ ఆన్ ది గీత, గోఖలే, మై పొలిటికల్ గురు, వుమెన్ అండ్ సోషల్ ఇన్‌జస్టీస్, నాన్-వయలెన్స్ ఇన్ పీస్ అండ్ వార్, సర్వోదయ, ది ఎకనామిక్స్ ఆఫ్ ఖాదీ, ఫ్రమ్ ఎర్రవాడ మందిర్, ఢిల్లీ డైరీ,ఎథికల్ రిలిజియన్, మై అప్పీల్ టు ది బ్రిటీష్, సోషలిజమ్ ఆఫ్ మై కాన్సెప్షన్ తదితర పుస్తకాలను రచించాడు. ఇండియన్ ఒపినియన్, యంగ్ ఇండియా, నవజీవన్, హరిజన్ పత్రికలకు సంపాదకత్వం వహించాడు.

భారత స్వాతంత్ర్య ఉద్యమానికి గాంధీజీ నిర్మాణకర్త. శాంతి, అహింసామార్గంలో శక్తివంతమైన విప్లవాన్ని నడిపి, గోఖలేను తన రాజకీయ గురువుగా ప్రకటించుకున్నారు.

## అత్యున్నత వ్యక్తిత్వం :

గాంధీ స్వాతంత్ర్య ఉద్యమంలో ఏ విధమైన పదవులు కానీ, స్వాతంత్ర్యానంతరం భారత ప్రభుత్వంలో ఎటువంటి పీఠాలు కానీ ఆశించలేదు. దేశానికి ఒక మార్గదర్శకునిగా, నిష్కర్మయోగిగా జీవించారు. రవీంద్రనాథ్ ఠాగూర్ గాంధీజీకి '**మహాత్మ**' అనే బిరుదు ఇచ్చారు. నెహ్రూ '**బాపూ**' అని, దేశప్రజలు '**జాతిపిత**'గా గౌరవించారు.

స్వాతంత్రోద్యమంలో శాంతియుత, అహింసా మార్గాల్లో కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు అన్ని వర్గాల కులాల, మతాల ప్రజలను ఒకే త్రాటిపై నడిపించిన మహా నాయకుడు గాంధీజీ. మేధావులకే తప్ప సామాన్యులకు చోటులేని కాంగ్రెస్‌లో సామాన్య ప్రజలను భాగస్వాములను చేసి, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అంతం చేసిన ఖ్యాతి గాంధీకే దక్కింది. దీనికి ఆయన వ్యక్తిత్వం ఎంతగానో దోహదపడింది.

## సిద్ధాంతాలు :

గాంధీజీ మనదేశానికి స్వాతంత్ర్యాన్ని సునాయాసంగా సంపాదించిపెట్టడానికి గల కారణం అయన అనుసరించిన అహింసా విధానాలే. ఆయన మనకు స్వాతంత్ర్యం సంపాదించిపెట్టడమే కాదు హిందువులు, ముస్లిమ్‌లు, క్రిస్టియన్లందరినీ కలిపేందుకు తీవ్రమైన ప్రయత్నాలు చేశాడు. గాంధీజీ తాను నమ్మిన అహింసా విధానాలకు కట్టుబడి ఉన్నారు. అందుకనే భారతీయులందరూ ఆయనను తమ ఏకైక నాయకునిగా అంగీకరించారు. ప్రపంచానికి ఆయన ఒక ఆదర్శమూర్తిగా నిలిచిపోయారు.

## సత్యం, సర్వోదయ, సత్యాగ్రాహ...

గాంధీజీ తన జీవిత కాలంలో అనుసరించిన విధానాల్లో ప్రధానమైనవి సత్యం, సర్వోదయ, సత్యాగ్రాహ, అహింసలు. సత్యమే దేవుడు. సత్యమే నీతి. నీతి సూత్రాలు, నిబంధనలు దీనికి ఆధారం. ఆయన ప్రవచించిన సిద్ధాంతాలు రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాలపై ప్రభావాన్ని చూపాయి.

ఆయన రాజకీయ వికేంద్రీకరణ కోరుకున్నారు. అధికార కేంద్రీకరణను వ్యతిరేకరించాడు. ప్రజల చేతుల్లోనే అధికారం ఉండాలని అభిషించాడు. గ్రామం నుంచి జాతీయ స్థాయి వరకు భాగస్వామ్య ప్రజాస్వామ్యం ఏర్పడాలని కోరాడు.

## గ్రామస్వరాజ్యం

గాంధీజీ భావనలలో మరో ముఖ్యమైన భావన గ్రామ స్వరాజ్యం. గ్రామాలన్ని స్వయం పోషకాలుగా ఉండాలని ఆయన భావించాడు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగానే భారతదేశంలో పంచాయితీరాజ్ వ్యవస్థకు రాజ్యంగ ప్రాతిపదిక కల్పించారు. కొద్ది మంది చేతుల్లో ఆర్థిక కేంద్రీకరణ లేకుండా ప్రజల చేతుల్లో ఆర్థిక వికేంద్రీకరణ జరగాలని గాంధీజీ తెలిపాడు. గ్రామాలన్నీ ప్రాథమిక ఆర్థిక యూనిట్‌లుగా అవతరించాలి. ఆర్థిక వ్యవస్థలో దోపిడి, పోటీ విధానాలను తగ్గించాలి. అవసరాల ఆధారంగా ఉత్పత్తి జరగాలి. వ్యక్తులు, గ్రామాలు, ప్రాంతాలు, దేశం స్వయంసమృద్ధిని అలవర్చుకోవాలి.

ప్రకృతి తల్లి పట్ల గౌరవం ఉండాలి. సహజ వాతావరణాన్ని పాడు చేయకుండా, ప్రకృతి సంరక్షణ ఆధారంగా ఆర్థిక వ్యవస్థ రూపొందాలి. అటువంటి భావాలు స్పష్టంగా నూతన సామాజిక వ్యవస్థకు ప్రాతినిధ్యం వహిస్తాయి.

## సర్వోదయ

ట్రస్టీషిప్ ఆధారంగా సర్వోదయ భావాన్ని ఆయన ప్రవచించాడు. అహింసాయుత, దోపిడిరహిత ఆస్థి విధానాలు ఉండాలనేదే సర్వోదయ ప్రధాన భావం. ఆస్థిని కలిగి ఉండటం వల్ల హింస చెలరేగుతుంది. కనుక సంపద అంతా ప్రజల చేతుల్లో ఉండాలి. ట్రస్ట్ రూపంలో సంపద ఉండాలి. అవసరమైనప్పుడు దానిని వాడుకొనాలి. మిగిలిన దానిని సమాజ శ్రేయస్సు కోసం వినియోగించాలి.

స్వదేశీ అంటే నిత్యజీవితంలో స్వధర్మాన్ని పాటించడం. మతపరంగా పూర్వీకుల మతానికి కట్టుబడి ఉండి, రాజకీయాల్లో దేశీయము, స్థానికము ఐన పద్ధతులను అనుసరిస్తూ వాటిలో లోపాలను తొలగిస్తూ ఆర్థిక రంగంలో ఇరుగుపొరుగు వారు తయారు చేసిన వస్తువులను వాడుకోవడమే స్వదేశీ భావన.

## రామ రాజ్య

మతానికి సంబంధించి ఆయనకు స్పష్టమైన అభిప్రాయాలున్నాయి. మతాలు అన్ని గొప్పవే వాటిలో దోషం ఏమీలేదు. దోషమంతా వాటిని ఆచరించే మనుషులలోనే ఉంది అని చెప్పారు. గాంధీజీ రామ రాజ్యాన్ని వాంఛించాడు. అయితే ఇది మత రహిత రాజ్యం. సర్వమానవ సౌభ్రాతృత్వం దీని ప్రధాన లక్షణం.మానవ సమాజన్ని మతం, రాజకీయం వంటి సామాజిక అడ్డుగోడలతో విభజించకుడదు అని చెప్పారు.

ఇతరులకు ఉపయోగపడడం, అబద్దాలు ఆడకుండుట, ధర్మాన్ని అచరించడం, ఏ ప్రాణికి ద్రోహం చేయకుండా ఉండడం, మానవులు శీల ప్రవర్తన కలిగి ఉండాలి అని చెప్పారు.

గాంధీ సిద్ధాంతం ఆత్మ పరివర్తన గురించి కూడా వివరిస్తుంది. ప్రతి ఒక్కరూ సత్యం, అహింస భావాలకు అనుగుణంగా జీవించాలి. ఇందులో భాగం అన్యాయాన్ని నిరోధించాలి. సేవా భావాన్ని పెంపొందించుకోవాలి. త్యాగం, స్వార్థరహిత విధానాన్ని పాటించాలి.

## సత్యాగ్రహం

గాంధీజీ ప్రవచించిన సిద్ధాంతాల్లో మరో ప్రధానమైనది సత్యాగ్రహం. ఇది అహింసా కార్యచరణకు సంబంధించింది. దీనిని ఏ దేశంలోనైనా ఎప్పుడైన అనుసరించవచ్చు. వలస ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా దీనిని శక్తివంతమైన ఆయుధంగా వాడవచ్చు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక చర్యలకు ప్రతిస్పందనగా చేపట్టే శాంతియుత చర్య ఇది. శత్రువులను శాంతియుతంగా గెల్చుకునే సాధనమిది. ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ, చేసే ఉద్యమం ఇది. శత్రువు చేపట్టే ఎటువంటి హింసనైనా సత్యాగ్రహి శాంతియుతంగా ఎదుర్కొనే సత్తా ఉండాలి. దీంతో శత్రువు తన తప్పులను తెలుసుకుని సరిదిద్దుకునేందుకు అవకాశం ఉంటుంది. సత్యాగ్రహం ప్రచారంలో భాగంగా పలు విధానాలను అనుసరిస్తారు. వీటిల్లో ప్రధానమైనవి సహాయ నిరాకరణ, ఉపవాస దీక్ష.


ప్రపంచ చరిత్రలో శాశ్వతమైన స్థానాన్ని సంపాదించుకున్న గాంధీజీ 1948 జనవరి 31న ఢిల్లీలో మరణించారు

## నేటికి అనుసరణీయం....


గాంధీజీ సిద్ధాంతాలు నేటికి అనుసరణీయాలు. ఆయన ప్రవచించిన అహింసా సిద్ధాంతాలను తర్వాత తరాల వారు ఎందరో అనుసరించారు. అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా తనకు స్ఫూర్తి గాంధీజీ అని పలు సార్లు పేర్కొన్నాడు. ఎన్నో దేశాలు ఆయనపై స్టాంపును విడుదల చేశాయి. గాంధీ బోధనలు నేటితరాలకే కాక భవిష్యత్తు తరాలకు కూడా ఆదర్శనీయం. భారతదేశానికే కాక ప్రపంచ ప్రజలందరకూ ఆచరణీయం. గాంధీ బోధనలను పాటించడం ద్వారా ప్రపంచమంతా విద్వేషాలు లేకుండా శాంతియుత సహజీవనం సాధ్యమవుతుంది. అందుకే గాంధీమార్గం అజరామరం, సదా ఆచరణీయం.



- డా॥ వి.సతీష్



గాంధీ సిద్ధాంతాలు, బోధనలు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకం. రాబోయే తరాలు గాంధీజీ లాంటి ఒక వ్యక్తి ఈ భూమిపై రక్త మాంసాలతో తిరిగాడు అంతే నమ్మటం కష్టం.... ఆల్‌బర్ట్ ఐన్‌స్టీన్



గాంధీజీ ప్రధానంగా సంస్కర్త, నైతిక, ఆధ్యాత్మిక విలువల ఆధారంగా సమాజంలో పరివర్తనకు మార్గం చూపిన మహామనిషి .. ఆచార్య జె.బి. కృపలాని

గాంధీజీ గొప్పతనం ఆయన జరిపిన వీరోచిత పోరాటాలకన్నా ఆయన జీవన విధానంలో అధికంగా ఉంది.

...ఎస్. రాధాకృష్ణన్



"జీసస్‌నాకు సందేశం ఇచ్చారు, గాంధీ దాన్ని ఆచరణలో చూపించారు"

-మార్టిన్ లూథర్ కింగ్



# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING ANALOGY

1Q. Mathematics: Logic : : Science : ? Select the related word from the given alternatives.
(A) Facts
(B) Laboratory
(C) Scientist
(D) Experiment
Solution: (D) Experiment
Explanation: Mathematics is based on logic, and science is based on experiments.

2Q. Hospital: Doctor : : Temple : ? Select the related word from the given alternatives
(A) Priest (B) Manager
(C) Magistrate
(D) Temple Artist
Solution : (A) Priest
Explanation: A doctor works in a hospital, and a priest works in a temple.

3Q. Quack : Duck : : Bellow : ? select the related word from the given alternatives.
(A) Fox (B)Bull
(C) Frog (D)Cat
Solution: (B) Bull
Explanation: "Quack" is the sound a duck makes; "Bellow" is the sound a bull makes.

4Q. Quack : Duck : : Bellow : ? Select the related word from the given alternatives.
(A)Bull (B) Fox
(C) Frog (D)Cat
Solution: (A) Bull
Explanation: "Quack" is the sound a duck makes; "Bellow" is the sound a bull makes.

5Q. Drop : Ocean : : Star : ? Select the related word from the given alternatives.
(A) Twinkle (B) Shine
(C) Sky (D) Bright
Solution:(C) Sky
Explanation: A drop is part of the ocean, and a star is part of the sky.

6Q. Bullet : Gun : : Smoke : ? Select the related word from the given alternatives
(A)Chimney (B) Factory
(C) Cigarette (D) Fire
Solution: (A) Chimney
Explanation: A bullet comes out of a gun; smoke comes out of a chimney.

7Q. Magazine: Editor : : Drama : ? Select the related word from the given alternatives.
(A) Actress (B) Principal
(C) Director (D) Scenario
Solution:(C) Director
Explanation: An editor oversees a magazine, and a director oversees a drama.

8Q. Author : Novel : : Designer : ? Select the related word from the given alternatives.
(A) Suit (B) Dress
(C) Textile (D) Cloth
Solution:(B) Dress
Explanation: An author writes a novel, and a designer creates a dress.

9Q.Foot : Man : : Hoof : ? Select the related word from the given alternatives.
(A) Dog (B) Cat
(C) Cow (D) Rabbit
Solution:(C) Cow
Explanation: A man has a foot, and a cow has a hoof.

10Q. Select the related word from the given alternatives. Tailor : Cloth : : Farmer : ?
(A) Land (B)Spade
(C) Plough (D) Crop
Solution: (D) Crop
Explanation: A tailor works with cloth; a farmer works with crops.

11Q. Select the related word from the given alternatives. Stomach : Food : : Engine : ?
(A) Plane (B)Fuel
(C) Machine (D) Car
Solution: (B) Fuel
Explanation: A stomach processes food; an engine runs on fuel.

12Q.Select the related word from the given alternatives. Thread : Cloth : : Wire : ?
(A) Sieve (B) Mesh
(C) Rope (D) Telegraph
Solution:(C) Rope
Explanation: Thread is used to make cloth, and wire is used to make rope.

13Q. Air : Breach : : Blood : ? Select the related word from the given alternatives.
(A) Shed (B) Circulation
(C) Red (D) Thick
Solution:(B) Circulation
Explanation: Air circulates in the atmosphere, and blood circulates in the body.



Dr. M.Reddi Ramu,
Professor, Viswam Engineering College (Autonomous),
Madanapalli

# Previovs Paper

# APPSC Group-2 Mains

# జనరల్ స్టడీస్ పేపర్-2

(గత సంచిక తరువాయి)

**113. భారతదేశంలో పోషకాహార లోపభారం పెరగటానికి క్రింది అంశాలలో ఏది ఎక్కువగా దోహద పడింది?**
1. స్వచ్ఛమైన నీరు అందుబాటులో లేకపోవటం.
2. నాణ్యత లేని ఆహారపు అలవాట్లు మరియు ఆహార అభద్రత.
3. ప్రక్రియ ద్వారా తయారుచేసిన (ప్రాసెస్) ఆహారపదార్థములను అధికంగా తీసుకోవడం.
4. పర్యావరణ కాలుష్యం పెరుగుదల.

**114. డిజిటల్ అరెస్ట్ అనగా ఏమి?**
1. నిందితుడు విదేశాలలో ఉన్నపుడు పోలీసులు చేసే అరెస్ట్
2. నిందితుడిని భౌతికంగా అరెస్ట్ చేయలేనపుడు పోలీసులు చేసే అరెస్ట్
3. నిందితుడికి కోర్టులు ముందస్తు బెయిల్ ఇచ్చినపుడు పోలీసులు చేసే అరెస్ట్
4. సైబర్ నేరగాళ్ళు బాధితులను భయపెట్టేందుకు వాడే వదం

**115. కొత్త మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖ (ఎమ్ఎన్ఆర్ఇ) యొక్క లక్ష్యం**
ఎ. శక్తి భద్రత
బి. స్వచ్ఛ (క్లీన్) పవర్ వాటాలో పెరుగుదల
సి. శక్తి లభ్యత మరియు అందుబాటు
డి. శక్తి స్తోమత
ఇ. శక్తి సమానత్వం.
1. ఎ, బి మరియు డి మాత్రమే
2. ఎ,సి,డి మరియు ఇ మాత్రమే
3. పైవన్నీ 4. పైవేవీ కావు.

**116. ప్రపంచంలోకెల్లా భారతదేశం ................ అతిపెద్ద స్థాపించబడిన పవనశక్తిని కలిగి ఉంది.**
1. నాలుగవ 2. రెండవ
3. ఎనిమిదవ 4. ఆరవ

**117. జియోసింక్రోనస్ సాటిలైట్ లాంచ్ వెహికల్ (జిఎస్ఎల్వి) లాంచర్లు ఏమి కలిగి ఉంటాయి?**



1. ఒక ఘన రాకెట్ మోటర్ దశ, ఒక ఎర్త్ స్టోరబుల్ ద్రవ దశ మరియు ఒక క్రయోజనిక్ దశ
2. మొదటి మరియు మూడవ దశ ఘన రాకెట్ మోటర్లు మరియు రెండవ మరియు నాల్గవ దశ ద్రవ రాకెట్ మోటర్లు
3. మూడు ద్రవ దశమోటర్లు మరియు ఒక ఘన దశ మోటార్లు
4. ఒక ద్రవ దశ మోటరు మరియు మూడు ఘన దశ మోటార్లు

**118. బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిని వీటి సంయుక్త కృషితో అభివృద్ధి చేసారు.**
1. భారతదేశం మరియు యు.ఎస్.ఎ.
2. భారతదేశం మరియు రష్యా
3. భారతదేశం మరియు ఫ్రాన్స్
4. భారతదేశం మరియు జపాన్

**119. పెట్యా మరియు వాన్నాక్రై అనే పదాలు దేనికి సంబంధించినవి?**
1. మొబైల్ ఆప్‌లు 2. రాన్‌సమ్‌వేర్
3. వర్చువల్ రియాలిటీ 4. మినీ శాటిలైట్స్

**120. సిఐటిఇఎస్ (అంతరించిపోతున్న జంతుజాలం మరియు పక్షి జాతులలో అంతర్జాతీయ వాణిజ్యం పై సమావేశం) ఇలా కూడా అంటారు.**
1. జెనీవా సమావేశం 2. క్యోటో ప్రోటోకాల్
3. వాషింగ్టన్ సమావేశం
4. పారిస్ ఒప్పందం

**121. ఈ క్రింది రసాయనాలలో 1984లో భోపాల్ విపత్తులో విడుదల అయినది ఏది?**
1. క్లోరిన్
2. మిథైల్ ఐసో సైనైట్ (ఎమ్ఐసి)
3. అమ్మోనియా 4. హైడ్రోజన్ సల్ఫైడ్

**122. వ్యాఖ్యానం (ఎ) - జననత్వం అనేది జనాభాలో వ్యక్తుల పుట్టుకను సూచిస్తుంది.**
**వ్యాఖ్యానం (బి) - ఒక యూనిట్ సమయంలో ఒక స్త్రీ నుండి ఉత్పత్తి చేయబడిన వ్యక్తుల సంఖ్యగా జననత్వ రేటు వ్యక్తీకరించబడుతుంది.**
1. రెండు వ్యాఖ్యానాలు ఎ మరియు బి సరైనవి.
2. రెండు వ్యాఖ్యానాలు ఎ మరియు బి తప్పు.
3. వ్యాఖ్యానం ఎ సరైనది కానీ వ్యాఖ్యానం బి తప్పు
4. వ్యాఖ్యానం ఎ తప్పు కాని వ్యాఖ్యానం బి సరైనది.

**123. ఇన్-సిటు బయోరెమిడియేషన్, ఎక్స్-సిటు బయో రెమిడియేషన్ నుండి భిన్నంగా ఎలా ఉంటుంది?**
1. ఇది చాలా ఖరీదైనది మరియు కలుషితాల రవాణాలను కలిగి ఉంటుంది.
2. ఇది నేరుగా ప్రదేశము (సైటు) వద్ద కలుషితమైన పదార్థాన్ని బాగుచేస్తుంది.
3. ఇది సూక్ష్మజీవులకు బదులుగా రసాయనాలను ఉపయోగిస్తుంది.
4. దీనికి మరింత తవ్వక అవసరం.

**124. జనాభా సాంద్రత సాధారణంగా ఇలా వ్యక్తీకరించబడుతుంది.**
1. జనాభాలో మొత్తం వ్యక్తుల సంఖ్య
2. యూనిట్ ప్రాంతంలోని వ్యక్తుల సంఖ్య
3. జనాభా యొక్క భౌగోళిక పంపిణీ
4. నమూనా ప్రాంతంలోని వ్యక్తుల సంఖ్య

**125. క్రింది వాటిలో దోమ ద్వారా వ్యాప్తి కాని వ్యాధి ఏది?**
1. చికున్ గున్యా 2. లిష్మానియాసిస్
3. డెంగ్యూ 4. మలేరియా

**126. వ్యర్థాల సరిహద్దు ఆవల తరలింపుతో ముడిపడి ఉన్న ప్రపంచ సమస్య ఏమిటి?**
1. గ్రీన్‌హౌస్ వాయు విసర్జకాల తగ్గింపు
2. సుస్థిరమైన వ్యర్థాల నిర్వహణ
3. రీప్రాసెసింగ్ లేదా నిల్వ కోసం ప్రమాదకరమైన వ్యర్థాలను భౌతికంగా బదిలీ చేయడం.
4. అటవీ నాశనం మరియు ఎడారీకరణ నిర్మూలన.

**జవాబులు :**
113)2, 114)4, 115)3, 116)1, 117)1, 118)2, 119)2, 120)3, 121)2, 122)1, 123)2, 124)2, 125)2, 126)3

# డియస్సీ గ్రూప్-1, గ్రూప్-2 జె.ఎల్.,

# జాగ్రఫీ



**1. ఈ క్రింది స్టేట్‌మెంట్‌లను పరిశీలింపుము.**
ఎ. జూన్ నుండి సెప్టెంబరు - ఖరీఫ్
బి. అక్టోబరు నుండి ఏప్రిల్ - రబీ
సి. ఖరీఫ్, రబీల మధ్య స్వల్ప వ్యవధి గల పంటకాలము - జియాద్
సరైనవి ఏవి?
1. ఎ,బి 2. బి,సి
3. ఎ,బి,సి 4. ఎ,సి

**2. మిశ్రమ వ్యవసాయం అనగా**
1. ఒకేసారి అనేక రకాల పంటలను వేసి పండించటం
2. పంటల మార్పిడి
3. పంటల్ని పండించటం పాలిచ్చే పశువులను పెంచడం.
4. పప్పు ధాన్యాలను, వరి ధాన్యాలను పండించడం.

**3. చల్లని వాతావరణంలో పండే పంట**
1. తేయాకు 2. కాఫీ
3. జీడి మామిడి 4. రబ్బరు

**4. ఐ.ఆర్-8, ఐ.ఆర్.-10లు ఏ పంటకు సంబంధించిన వంగడాలు?**
1. గోధుమ 2. వరి 3. చెఱుకు 4. పత్తి

**5. పంట మార్పిడి పద్ధతిలో భాగంగా పండించే పంటలు**
1. చిరుధాన్యాలు 2. పప్పుధాన్యాలు
3. తోట పంటలు 4. సుగంధ ద్రవ్యాలు

**6. భారతదేశంలో ఏ పంటపై హరిత విప్లవం తన ప్రభావాన్ని చూపలేక పోయింది?**
1. మొక్కజొన్న 2. గోధుమ
3. వరి 4. పప్పుదినుసులు

**7. భారతదేశంలో ఏ పంటపై హరితవిప్లవం అధిక ప్రభావాన్ని చూపించింది?**
1. వరి 2. గోధుమ
3. మొక్కజొన్న 4. పప్పుదినుసులు

**8. క్రింది పంటలను పరిశీలించి ఖరీఫ్ పంటలు ఏవి?**
ఎ. పత్తి బి. వేరుశనగ
సి. వరి డి. గోధుమ
సరైనది ఏది?
1. ఎ,డి 2. బి,సి
3. ఎ,బి,సి 4. బి,సి,డి

**9. భారతదేశంలో దిగువ గంగానది మైదానంలో సంవత్సరమంతటా అధిక ఉష్ణోగ్రతతో కూడిన ఆర్ద్ర శీతోష్ణస్థితి ఉంటుంది. క్రింది వాటిలో ఈ ప్రాంతానికి అత్యంత అనువైన రెండు పంటలు ఏవి?**
1. వరి, పత్తి 2. గోధుమ, జనుము
3. వరి, జనుము 4. గోధుమ, పత్తి

**10. ఖరీఫ్ పంట గడువు ఎంత?**
1. దాదాపు 95 రోజులు 2. దాదాపు 3 నెలలు
3. సుమారు 6 నెలలు 4. సంవత్సరం

**11. ఏ పంటకు అత్యధిక వర్షపాతం అవసరమైనప్పటికీ నీరు నిలువ ఉండకూడదు?**
1. వరి 2. జనపనార
3. టీ 4. వేరుశనగ

**12 ఈ క్రింది స్టేట్‌మెంట్‌లను పరిశీలించండి.**
ఎ. ప్రపంచ హరిత విప్లవ పితామహుడు - నార్మన్ బోర్లాగ్
బి. భారతదేశ హరిత విప్లవ పితామహుడు - యం.ఎస్. స్వామినాథన్
సి. భారతదేశ క్షీర విప్లవ పితామహుడు - వర్గీస్ కురియన్
సరియైనది ఏది?
1. ఎ,బి 2. బి
3. ఎ,బి,సి 4. ఎ,సి

**13. ఈ క్రింది స్టేట్‌మెంట్‌లను పరిశీలింపుము.**



## వ్యవసాయ పంటలు - పశు సంపద

ఎ. అంతర్జాతీయ వరి పరిశోధనా కేంద్రం - ఫిలిప్పైన్స్
బి. భారతదేశ వరి పరిశోధనా కేంద్రం - కటక్
సరైనవి ఏవి?
1. ఎ 2. బి
3. ఎ,బి 4. ఏదీకాదు

**14. ఈ క్రింది వానిలోని ఏ రాష్ట్రం భారతదేశంలో అధిక రబ్బరు ఉత్పత్తి చేస్తుంది?**
1. కేరళ 2. తమిళనాడు
3. ఒడిశా 4. గుజరాత్

**15. తేయాకు ఉత్పత్తి అధికంగా గల రాష్ట్రం**
1. ఆంధ్రప్రదేశ్ 2. మహారాష్ట్ర
3. తమిళనాడు 4. అసోం

**16. కాఫీ ఉత్పత్తి అధికంగా గల రాష్ట్రం**
1. ఆంధ్రప్రదేశ్ 2. అసోం
3. గుజరాత్ 4. కర్ణాటక

**17.ఏ రకమైన పంటలను పండించటానికి నీటి పారుదలను కట్టి ఎక్కువగా నీరును ఉంచాలి?**
1. టీ 2. పత్తి
3. వరి 4. ఆవాలు

**18. భారతదేశంలో వరి ఉత్పత్తి అధికంగా ఉన్న రాష్ట్రాల అవరోహణ క్రమం ఏది?**
1. పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఉత్తరప్రదేశ్
2. పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు
3. పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, పంజాబ్
4. ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, పంజాబ్

**19. దేశంలో ఏ రాష్ట్రం అధిక విస్తీర్ణంలో వరిని పండిస్తుంది?**
1. ఉత్తరప్రదేశ్ 2. పశ్చిమబెంగాల్
3. ఒడిశా 4. పంజాబ్

**20. గోధుమను అత్యధిక విస్తీర్ణం మరియు ఉత్పత్తి గల రాష్ట్రం ఏది?**
1. పంజాబ్ 2. మధ్యప్రదేశ్
3. ఉత్తరప్రదేశ్ 4. రాజస్తాన్

**21. పప్పుధాన్యాల ఉత్పత్తి అధికంగా గల రాష్ట్రం**
1. రాజస్థాన్ 2. మధ్యప్రదేశ్
3. మహారాష్ట్ర 4. గుజరాత్

**22. ఆహార పంటల ఉత్పత్తి అధికంగా గల రాష్ట్రం**
1. మధ్యప్రదేశ్ 2. ఉత్తరప్రదేశ్
3. పంజాబ్ 4. రాజస్తాన్

**23.ఈ క్రింది వానిలో ఏ పంటకు అధిక ఉష్ణోగ్రత మరియు అధిక వర్షపాతం అవసరం?**
1. పత్తి 2. గోధుమ
3. వరి 4. జొన్న

**24. పత్తి గురించి ఈ క్రింది వాక్యాలను పరిశీలింపుము**
ఎ. పత్తిని తెల్ల బంగారం అంటారు.
బి. పత్తిని అధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రం - గుజరాత్
సి. పత్తిని పంటకు నల్లరేగడి నేలలు అనుకూలమైనవి.
సరైనవి ఏవి?
1. ఎ,బి 2. బి,సి 3. ఎ,సి 4. ఎ,బి,సి

**25. పొగాకు పంటను భారతదేశానికి పరిచయం చేసింది ఎవరు?**
1. ఫ్రెంచ్ వారు 2. పోర్చుగీసు వారు
3. బ్రిటీష్ వారు 4. డచ్ వారు

**26. పొగాకు ఉత్పత్తి అధికంగా గల రాష్ట్రం**
1. ఉత్తరప్రదేశ్ 2. మధ్యప్రదేశ్
3. ఆంధ్రప్రదేశ్ 4. మహారాష్ట్ర

**27.రబ్బరు ఉత్పత్తి, విస్తీర్ణం, ఉత్పాదకతలో ప్రథమస్థానం గల రాష్ట్రం**
1. కర్ణాటక 2. తమిళనాడు
3. అసోం 4. కేరళ

**28.జనుము వస్తువులను ఉత్పత్తి చేయడములో భారతదేశం యొక్క స్థానం**
1. 1 2. 2 3. 3 4.4

**29. పామాయిల్ ఉత్పత్తి అధికంగా గల రాష్ట్రం**
1. కర్ణాటక 2. తమిళనాడు
3. మహారాష్ట్ర 4. ఆంధ్రప్రదేశ్

**30. వేరుశనగ ఉత్పత్తిలో అధికంగా గల రాష్ట్రం**
1. రాజస్థాన్ 2. తమిళనాడు
3. గుజరాత్ 4.మధ్యప్రదేశ్

**31.ప్రపంచంలో పండ్ల ఉత్పత్తిలో భారతదేశం యొక్క స్థానం**
1. 2వ స్థానం 2. 1వ స్థానం
3. 4వ స్థానం 4. 3వ స్థానం

**32. మిర్చి అధికంగా పండిస్తున్న రాష్ట్రం**
1. ఆంధ్రప్రదేశ్ 2. తమిళనాడు
3. కేరళ 4. కర్ణాటక

**33.ప్రపంచ వరి ఉత్పత్తిలో భారతదేశం యొక్క స్థానం**
1. 1 2. 2 3. 3 4. 4

**34. గేదెలు అధికంగా గల దేశం**
1. చైనా 2. బ్రెజిల్
3. ఇండియా 4. ఇండోనేషియా

**35. ప్రపంచ పాల ఉత్పత్తిలో భారతదేశం యొక్క స్థానం**
1. 1వ స్థానం 2. 2వ స్థానం
3. 3వ స్థానం 4. 4వ స్థానం

**36. నేషనల్ డైరీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఎచ్చట గలదు?**
1. కేరళ 2. మధ్యప్రదేశ్
3. హర్యానా 4. మహారాష్ట్ర

**37.సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాటన్ రీసర్చ్ ఎచట గలదు?**
1. గుజరాత్ 2. మహారాష్ట్ర
3. కర్ణాటక 4. ఉత్తరప్రదేశ్


**38. ఈ క్రింది వాటిని జతపరుచుము**
1. హార్టీ కల్చర్ ఎ. పరీక్షనాళికలో మొక్కలు పెంచే ప్రక్రియ
2. టిష్యూ కల్చర్ బి. ఉద్యానవనాల పెంపకం
3. సెరి కల్చర్ సి. పట్టు పురుగుల పెంపకం
4. ఎపి కల్చర్ డి. తేనెటీగల పెంపకం
1. బిఎడిసి 2. ఎబిసిడి
3. బిఎసిడి 4. ఎబిడిసి

**39.ఈ క్రింది వాటిని జతపరుచుము**
జాబితా-1 జాబితా-2
1. ఎరుపు విప్లవం ఎ. రొయ్యలు
2. పసుపు విప్లవం బి. నూనె గింజలు
3. స్వర్ణ విప్లవం సి. పండ్లు
4. గులాబి విప్లవం డి. టమోట, మాంసం
1. డిబిసిఎ 2. బిసిఎడి
3. డిబిఎసి 4. బిడిసిఎ

**40.సెంట్రల్ టుబాకో రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఎక్కడ గలదు?**
1. రాజమెండ్రి 2. అనకాపల్లి
3. గుంటూరు 4. విజయవాడ

**జవాబులు :** 1)3, 2)3, 3)1, 4)2, 5)2, 6)4, 7)2, 8)3, 9)3, 10)3, 11)3, 12)3, 13)3, 14)1, 15)4, 16)4, 17)3, 18)3, 19)1, 20)3, 21)2, 22)2, 23)3, 24)4, 25)2, 26)3, 27)4, 28)1, 29)4, 30)3, 31)1, 32)1, 33)2, 34)3, 35)1, 36)3, 37)2, 38)3, 39)1, 40)1, 41)4


**పాదం సుధాకర్**
ఫ్యాకల్టీ
9849972622


## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**సెప్టెంబరు 22 - సెప్టెంబరు 28**

- బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా పాలస్తీనా దేశాన్ని అధికారికంగా గుర్తించాయి.
- హెచ్-1బీ వీసా మొత్తం ఫీజును ఒక్కసారిగా లక్ష డాలర్లకు పెంచుతున్నట్టు ట్రంప్ సర్కారు ప్రకటించింది.(ఇప్పుడు 2,000-5,000 డాలర్ల మధ్యే ఉన్నది.)
- ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీకి పారిస్ కోర్టు అయిదేళ్ల శిక్షను ఖరారు చేసింది.
- తూర్పు ఆఫ్రికా దేశమైన ఎరిత్రియా లో భారత రాయబారి గా సీనియర్ ఐఎఫ్ఎస్ అధికారి రాజ్ కమల్ నియమితులయ్యారు.
- నాటో గగనతలంలోకి రష్యా విమానాలు ప్రవేశిస్తే వాటిని వెంటనే కూల్చివేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు.
- ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో టర్కీ అధ్యక్షుడు తయిప్ ఎర్డగోన్ తన ప్రసంగంలో కశ్మీర్ అంశాన్ని మరోసారి ప్రస్తావించారు.
- టెలికం దిగ్గజ కంపెనీ టీ-మొబైల్ భారత సంతతికి చెందిన 55 ఏళ్ల శ్రీనివాస్ శ్రీనీ గోపాలన్ ను సీఈవోగా నియమించింది.
- చైనాలోని గిజౌ ప్రావిన్స్‌లో ఒక నది, లోయపైన 625 మీటర్ల (2,051 అడుగులు) ఎత్తులో హుయజియాంగ్ కెన్యాన్ వంతెనను ప్రారంభించారు. ఇది ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన వంతెన.
- సైన్యం, పౌర నాయకత్వం కలిసి ఏకాభిప్రాయంతో దేశాన్ని పాలిస్తున్న హైబ్రిడ్ మోడల్ పాలనగా తమ ప్రభుత్వాన్ని పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ అభివర్ణించారు.
- చంద్రుడు క్రమంగా భూమి నుంచి దూరం జరుగుతున్నాడు. చంద్రుడు ప్రతి సంవత్సరం 3.8 సెంటీమీటర్లు భూమి నుంచి దూరంగా జరుగుతున్నాడు. చంద్రుడిపై భూ గురుత్వాకర్షణ శక్తిలో సంభవిస్తున్న మార్పులే ఇందుకు కారణం.
- పాల దిగుబడిని పెంచేందుకు రష్యా సంస్థ 'నీరీ' ఆవు మెదడులో న్యూరో ఇంప్లాంట్లను అమర్చింది.
- ఆసియాకప్ క్రికెట్ ఫైనల్లో భారత్, పాకిస్తాన్ ను ఓడించింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా తిలక్‌వర్మ, మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా అభిషేక్‌శర్మ ఎంపికయ్యారు.

## రాష్ట్రీయం

**సెప్టెంబరు 22 - సెప్టెంబరు 28**

- ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు మెరుగైన పాలన అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన బిల్లులను శాసన సభలో ప్రవేశపెట్టింది. ఇవి శాసన సభలో ఆమోదం పొందిన తర్వాత, శాసన మండలిలో కూడా ఆమోదం పొందాయి.

1. ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ సవరణ బిల్లు 2025- ఈ బిల్లు రాష్ట్రంలో ఆక్వాకల్చర్ రంగాన్ని బలోపేతం చేయడానికి రూపొందించబడింది.
2. ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం సవరణ బిల్లు 2025-గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలనను మరింత సులభతరం చేయడానికి
3. ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల సవరణ బిల్లులు 2025-ఈ సవరణ బిల్లులు నాలుగు భాగాలుగా (మొదటి, రెండో, మూడో, నాలుగో సవరణ బిల్లులు) ఆమోదం పొందాయి. పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, పారదర్శకత వంటి అంశాలపై దృష్టి సారిస్తాయి.
4. ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల సవరణ బిల్లు 2025- ఈ బిల్లు మున్సిపాలిటీల నిర్వహణలో మార్పులు తీసుకొచ్చేందుకు రూపొందించబడింది.

## జాతీయం

**సెప్టెంబరు 22 - సెప్టెంబరు 28**

- లద్దాఖ్‌కి రాష్ట్రహోదా కల్పించడంతోపాటు, ఆరో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకారులు లేహ్‌లో నిర్వహించిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఈ ఘర్షణల్లో నలుగురు మరణించగా, 70 మందికిపైగా గాయపడ్డారు. పూర్వ జమ్ముకశ్మీరు రాష్ట్రంలో భాగమైన లద్దాఖ్ 2019 ఆగస్టు 5న ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత కేంద్ర పాలిత ప్రాంతంగా మారింది.
- 71 మంది మావోయిస్టులు ఛత్తీస్గఢ్ రాష్ట్రం దంతేవాడ జిల్లా పోలీస్ అధికారుల ఎదుట లొంగిపోయారు.
- కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) తన పోర్టల్లో ఈ-సైన్(సంతకం) అనే కొత్త ఫీచర్ని ప్రారంభించింది. ఇక ఓటర్ల జాబితాలో పేర్లను చేర్చాలన్నా లేక తొలగించాలన్నా ఆధార్‌తో ముడిపడిన ధ్రువీకరణ తప్పనిసరి.
- ప్రముఖ అస్సామీ గాయకుడు, సంగీత దర్శకుడు జుబీన్ గార్గ్(52) అంతిమయాత్ర అరుదైన రికార్డు సృష్టించింది. మైఖేల్ జాక్సన్, పోప్ ఫ్రాన్సిస్, క్వీన్ ఎలిజబెత్-2ల అంతిమ యాత్రల తర్వాత అత్యధిక మంది పాల్గొన్న అంతిమ యాత్రగా లిమ్కా బుక్ ఆఫ్ రికార్డుల్లోకి ఎక్కింది.



- సవరించిన జీఎస్టీ శ్లాబ ధరలు దేశవ్యాప్తంగా సెప్టెంబరు 22 నుంచి అమలులోకి వచ్చాయి. ఇక నుంచి 5, 18 శాతం క్యాటగిరీలే ఉంటాయి.
- లద్దాఖ్‌లో హింసను రెచ్చగొట్టిన ఆరోపణల నేపథ్యంలో వాంగ్‌చుక్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.
- భారత వైమానిక దళం చరిత్రలో ఫైటర్ జెట్ మిగ్-21 శకం ముగిసింది. 62 సంవత్సరాల సుదీర్ఘ సేవల తర్వాత మిగ్ ఫైటర్ జెట్లు రిటైర్ అయ్యాయి. భారత వాయుసేనకు కొన్ని దశాబ్దాలుగా వెన్నుముకవలే ఉండి, ఎన్నో యుద్ధాల్లో విజయాన్ని అందించిన ఈ ఫైటర్ జెట్స్‌కు చండీగఢ్ వాయుసేన కేంద్రం వేదికగా జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో వాయుసేన చీఫ్ ఏపీ సింగ్ నేడు ఘనంగా వీడ్కోలు పలికారు. మిగ్-21 ఫైటర్ జెట్స్ 1963లో ఐఏఎఫ్‌లో చేరాయి.
- బీహార్ రాజధాని పట్నా లో 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు.
- 2 వేల కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగల అగ్ని ప్రైమ్ క్షిపణిని రైలు ఆధారిత మొబైల్ లాంచర్ నుంచి విజయవంతంగా పరీక్షించారు.
- హైడ్రోజన్ భవిష్యత్ ఇంధనమని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ పేర్కొన్నారు
- డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (DRDO) ఒడిశా రాష్ట్రంలోని బాలాసోర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్‌లో నిర్వహించిన 'అగ్ని ప్రైమ్' క్షిపణి పరీక్ష విజయవంతమైంది.
- భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (BCCI) నూతన అధ్యక్షుడిగా మిథున్ మన్హాస్ నియమితులయ్యారు.
- తమిళనాడులోని కరూర్‌లో తమిళగ వెట్రి కళగం (TVK) అధినేత, నటుడు విజయ్ నిర్వహించిన ర్యాలీ తొక్కిసలాటలో 36 మంది మృతి చెందారు.
- డాక్టర్ కేశవ్ బలిరాం హెడ్గేవార్ సెప్టెంబర్ 27, 1925 విజయదశమి రోజున ఏర్పాటు చేసిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(RSS) వందేళ్లు పూర్తి చేసుకుంది.
- బీఎస్ఎన్ఎల్‌కు చెందిన స్వదేశీ 4జీ నెట్వర్క్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు.
- సీనియర్ న్యాయవాది ఆర్ వెంకటరమణి మళ్లీ అటార్నీ జనరల్‌గా నియమితులయ్యారు.









# విద్య, ఉద్యోగ సమాచారం




**ఏపీపీఎస్సీ 10 కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ!**

ఏపీపీఎస్సీ పలు విభాగాల్లో 47 ఉద్యోగాల భర్తీకి 10 కొత్త నోటిఫికేషన్లను జారీ చేసింది. ఈ పోస్టుల్లో అసిస్టెంట్ ఇంజినీర్ (11 పోస్టులు), ఏఎంవీఐ (1), జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ (1) పోస్టులకు సెప్టెంబరు 25 నుంచి అక్టోబరు 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. సైనిక్ సంక్షేమంలో సంక్షేమ ఆర్గనైజర్ పోస్టులు (10), జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి పోస్టులు (7). జూనియర్ అకౌంట్స్ అధికారి కేటగిరీ 2 (1), సీనియర్ అకౌంటెంట్ కేటగిరీ-3(4), జూనియర్ అకౌంటెంట్ కేటగిరీ 4లో (6) పోస్టులకు అక్టోబరు 9 నుంచి 29 వరకు ఆన్‌లైన్ దరఖాస్తు స్వీకరిస్తారు. మత్స్యశాఖలో అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ 3 పోస్టులు, వార్డెన్ గ్రేడ్1లో 1 పోస్టు, రాయల్టీ ఇన్‌స్పెక్టర్ ఒక పోస్టు, ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ 1 పోస్టుకు అక్టోబరు 8 నుంచి 28 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇతర వివరాలకు ఏపీపీఎస్సీ వెబ్‌సైట్ చూడండి.

**సీఎస్ఐఆర్- యూజీసీ నెట్ 2025 నోటిఫికేషన్**

సీఎస్ఐఆర్ - యూజీసీ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్) డిసెంబర్ 2025 నోటిఫికేషన్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) విడుదల చేసింది. ఈ పరీక్ష ద్వారా సైన్స్ సబ్జెక్టుల్లో పరిశోధనలకు, జేఆర్ఎఫ్‌తోపాటు అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాలకు అర్హత కల్పిస్తారు. పీహెచ్‌డీ కోర్సుల్లో కూడా ప్రవేశాలు కల్పిస్తారు. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్‌లో సెప్టెంబర్ 29, 2025వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు.

సీఎస్ఐఆర్- యూజీసీ నెట్ ఎగ్జామినేషన్ దరఖాస్తు చేసుకునే విద్యార్థులు కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. రిజర్వేషన్ అభ్యర్థులు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత పొందితే సరిపోతుంది. అయితే జేఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేయాలంటే జనరల్ కేటగిరీ అభ్యర్థులకు డిసెంబర్ 2025 నాటికి 30




ఏళ్లకు మించకుండా ఉండాలి. ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ మహిళలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్ల వరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. అసిస్టెంట్ ప్రొఫెసర్, పీహెచ్‌డీ ప్రవేశాలకు ఎలాంటి గరిష్ఠ వయోపరిమితి లేదు.

ఆన్‌లైన్ దరఖాస్తులు అక్టోబర్ 24, 2025వ తేదీలోపు పూరించాలి. దరఖాస్తు ఫీజు కింద జనరల్ అభ్యర్థులు రూ.1150, జనరల్ ఈడబ్ల్యూఎస్/ ఓబీసీ (ఎన్‌సీఎల్) అభ్యర్థులు రూ.600, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, థర్డ్ జెండర్ అభ్యర్థులు రూ.325 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. రాత పరీక్ష మొత్తం 200 మార్కులకు మల్టిపుల్ ఛాయిస్ విధానంలో ఆన్‌లైన్‌లో జరుగుతుంది. మూడు గంటల వ్యవధిలో పరీక్ష ఉంటుంది.

రాత పరీక్ష తేదీ: డిసెంబర్ 18, 2025.

**టీజీపీఎస్సీ గ్రూప్- 2 తుది ఫలితాలు**

తెలంగాణ గ్రూప్- 2 సర్వీసు పోస్టులకు సంబంధించి తుది ఫలితాలు సెప్టెంబర్ 28 విడుదలయ్యాయి. 18 రకాల పోస్టులకు సంబంధించి మొత్తం 783 పోస్టులకు గానూ 782 పోస్టులకు ఎంపిక జాబితాను విడుదల చేశారు.

**తెలంగాణ గ్రూప్ 1 తుది ఫలితాలు ...**

టీజీపీఎస్సీ గ్రూప్ 1 తుది ఫలితాలు సెప్టెంబర్ 24 విడుదలయ్యాయి. మొత్తం 562 గ్రూప్ 1 సర్వీసు పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.

**ఆర్ఆర్‌బీలో 8,875 పోస్టులు భర్తీ**

రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు 2025 సంవత్సరానికి సంబంధించి భారీగా రైల్వే ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద దేశ వ్యాప్తంగా ఉన్న రైల్వే రీజియన్లలో మొత్తం 8,875 పోస్టులను భర్తీ చేయనుంది. మొత్తం పోస్టుల్లో 5,817 పోస్టులు గ్రాడ్యుయేట్ లెవెల్, 3,058 పోస్టులు అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్‌లో ఉన్నాయి. గ్రాడ్యుయేట్ స్థాయి పోస్టుల్లో అత్యధికంగా గూడ్స్ రైలు మేనేజర్ పోస్టులు 3,423 వరకు ఉన్నాయి. జూనియర్ అకౌంట్స్ అసిస్టెంట్-కమ్-టైపిస్ట్ పోస్టులు 921, స్టేషన్ మాస్టర్ పోస్టులు 615, సీనియర్ క్లర్క్-కమ్-టైపిస్ట్ పోస్టులు 638, చీఫ్ కమర్షియల్-కమ్-టికెట్ సూపర్‌వైజర్ పోస్టులు 161, మెట్రో రైల్వేలో ట్రాఫిక్ అసిస్టెంట్ పోస్టులు 59 వరకు ఉన్నాయి. అండర్ గ్రాడ్యుయేట్ స్థాయి పోస్టుల్లో అత్యధికంగా కమర్షియల్-కమ్-టికెట్ క్లర్క్ పోస్టులు 2,424 వరకు ఉన్నాయి. అకౌంట్స్ క్లర్క్-కమ్-టైపిస్ట్ పోస్టులు 394, జూనియర్ క్లర్క్-కమ్-టైపిస్ట్ పోస్టులు 163, రైల్వే క్లర్క్ పోస్టులు 77 వరకు ఉన్నాయి. ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన అర్హతలు, జోన్ల వారీగా ఖాళీలు, తదితర పూర్తి వివరాలతో వివరణాత్మక నోటిఫికేషన్‌ను త్వరలోనే రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు విడుదల చేయనుంది.

**ఇండియన్ బ్యాంకులో ఉద్యోగాలు**

ఇండియన్ బ్యాంకు వివిధ విభాగాల్లో స్పెషలిస్ట్ ఆఫీసర్ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 171 చీఫ్ మేనేజర్, సీనియర్ మేనేజర్, మేనేజర్ పోస్టులను భర్తీ చేయనుంది. ఆన్‌లైన్ విధానంలో అక్టోబర్ 13, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. షార్ట్‌లిస్ట్, ఆన్‌లైన్ రాత పరీక్ష, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.